VOICE OF TELUGU PEOPLE

FOR THE STATE # OF THE STATE # BY THE STATE

VOL 18
ISSUE 11
JUN 2025

# నమస్తే ఆంధ్ర.కామ్

NAMASTEANDHRA.COM



# కన్నులపండువగా పసుపు పండుగ

బంతిపూల వనంలా
మారిపోయిన మహానాడు ప్రాంగణం

20





4

ప్రభుత్వ సలహాదారు, ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా డా.రవి వేమూరు

ఏపీలో నామినేటెడ్ పదవుల భర్తీ

తుడా చైర్మన్‌గా దివాకర్ రెడ్డి!



గేమ్ చేంజర్! 10

జాబ్ గ్యారెంటీ! 28


ఇంత దిగజారుడా? 8

చిన్నా పెద్దా లేదు! 25



అమ్మభాష ముద్దుబిడ్డ
తెలుగు భాషా సైనికుడు రాజు చమర్తి 16


ASBL
SPRINGS
LIVE AHEAD
READY TO MOVE IN 2BHK
AT JUST ₹67 LAKHS
FOR 1210 SQ. FT. UNITS
OC RECEIVED
NO GST
URBAN LIFESTYLE
AT ITS FINEST
19000 SQ. FT.
CLUBHOUSE
72% OPEN SPACE
First Fully-Equipped Gated Community
Digitized Metering Systems
24/7 CCTV Surveillance
Pocharam, Uppal
080 471 16444
asbl.in/springs
Infosys Mega Campus
ASBL SPRINGS
100 ft. Road
Ghatkesar Exit 9
OUTER RING ROAD
WARANGAL HIGHWAY


N₹T
AP Non Resident Telugu Society
మిత భాషణం ఆయన లక్షణం
మందస్మితం ఆయన ఆభరణం
ఆయన విజయాలు ఘనం
ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు వ్యవహారాలు ,
సేవలు, పెట్టుబడుల సలహాదారు మరియు
ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా ఎంపికైన
మా శ్రీ.. రవి వేమూరు గారికి
వేనవేల శుభాకాంక్షలు
జానకీరామ్ బోగినేని
సోషల్ మీడియా కో-ఆర్డినేటర్
ఎన్ఆర్ఐ టీడీపీ
మేరీల్యాండ్. యూఎస్ఏ

నమస్తే ఆంధ్ర.కామ్
VOICE OF TELUGU PEOPLE
NAMASTEANDHRA.COM
FOR THE STATE # OF THE STATE # BY THE STATE
JUN 2025

## ఏపీలో నామినేటెడ్ పదవుల భర్తీ

### తుదిజాబితా విడుదల..

### కూటమి పార్టీ నేతల్లో పలువురికి కీలక పదవులు

ఏపీలో నామినేటెడ్ పదవుల భర్తీపై సీఎం చంద్రబాబు చాలా రోజులుగా తీవ్ర కసరత్తు చేస్తున్న సంగతి తెలిసిందే. కూటమిలోని మూడు పార్టీల నుంచి భారీగా ఆశావహులు ఉండడంతో ఏ పార్టీకి ఎన్ని నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి అన్న విషయంపై చంద్రబాబు మల్లగుల్లాలు పడ్డారు. అన్ని పార్టీలలోని నేతలకూ న్యాయం జరిగేలా తుది జాబితాను రూపొందించి ఎట్టకేలకు నేడు విడుదల చేశారు. ఈ జాబితాలో టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన పలువురికి కీలక పదవులు దక్కాయి. టీడీపీ గెలుపు కోసం కృషి చేసిన కొందరు ఎన్నారైలకు కూడా చంద్రబాబు తగిన గుర్తింపునిచ్చారు. అమరావతి జేఏసీ తరపున కొందరికి పదవులు ఇచ్చారు.

**నామినేటెడ్ పదవుల జాబితా:**

1. ఆంధ్రప్రదేశ్ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ బోర్డు
   **డా.జెడ్. శివ ప్రసాద్** (నెల్లూరు సిటీ – టీడీపీ)
2. ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్
   **ఎస్. రాజశేఖర్** (కుప్పం – టీడీపీ)
3. ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ & బ్యూటిఫికేషన్ కార్పొరేషన్
   **సుగుణమ్మ** (తిరుపతి – టీడీపీ)
4. ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు
   **వెంకట శివుడు యాదవ్** (గుంతకల – టీడీపీ)
5. ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు
   **వలవల బాబ్జీ** (తాడేపల్లిగూడెం – టీడీపీ)
6. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్
   **బురుగుపల్లి శేషారావు** (నిడదవోలు – టీడీపీ)
7. ఆంధ్రప్రదేశ్ మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్
   **పీతల సుజాత** (భీమవరం – టీడీపీ)
8. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
   **దివాకర్ రెడ్డి** (తిరుపతి – టీడీపీ)
9. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
   **వాణి వెంకట శివ ప్రసాద్ పెన్నుబోయిన** (ఏలూరు – టీడీవీ)
10. ప్రవాస తెలుగు వ్యవహారాలు, సేవలు, పెట్టుబడులు, ఏపీఎన్నార్టీఎస్
    **డా. రవి వేమూరు** (తెనాలి – టీడీపీ)
11. ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
    **మలేపాటి సుబ్బా నాయుడు** (కావలి – టీడీపీ)
12. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్
    **కె.ఎస్. జవహర్** (కొవ్వూరు (ఎస్సీ) – టీడీపీ)
13. ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య
    **పెదిరాజు కొల్లు** (నరసాపురం – టీడీపీ)
14. ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్
    **పేరేపి ఈశ్వర్** (విజయవాడ ఈస్ట్ – టీడీపీ)
15. ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్
    **మల్లెల ఈశ్వరరావు** (గుంటూరు వెస్ట్ – టీడీపీ)
16. ఆంధ్రప్రదేశ్ టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య
    **ఆకాసపు స్వామి** (తాడేపల్లిగూడెం – టీడీపీ)
17. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సహకార సంస్థ
    **లీలాకృష్ణ** (మండపేట – జనసేన పార్టీ)
18. ఆంధ్రప్రదేశ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ
    **రియాజ్** (ఒంగోలు – జనసేన పార్టీ)
19. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్
    **డా. పసుపులేటి హరి ప్రసాద్** (తిరుపతి – జనసేన పార్టీ)
20. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్
    **సోల్ల బోజ్జి రెడ్డి** (రంపచోడవరం – భారతీయ జనతా పార్టీ)
21. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్
    **డా. రాయపాటి శైలజ** (అమరావతి జేఏసి)
22. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ
    **ఆలపాటి సురేష్** (అమరావతి జేఏసి)

# ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా డా.రవి వేమూరు



నవ్యాంధ్రప్రదేశ్‌లో ఆశావహులంతా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నామినేటెడ్ పదవుల భర్తీ పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు వ్యవహారాలు, సేవలు, పెట్టుబడుల సలహాదారుగా, ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా డా.రవి వేమూరు నియమితులయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరినీ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేయడానికి.. అదే సమయంలో ప్రవాస తెలుగువారికి ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి ఏపీఎన్నార్టీఎస్‌ను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. 2014–19 నడుమ దీని బాధ్యతలను.. అమెరికాలో గ్యాస్ట్రో ఎంటరాలజిస్టుగా, కమ్యూనిటీ లీడర్‌గా గొప్ప పేరు తెచ్చుకున్న డాక్టర్ రవి వేమూరుకు అప్పగించారు. ఆయన సొంతూరు తెనాలి. గుంటూరు మెడికల్ కాలేజీలో వైద్య విద్య అభ్యసించి.. వైజాగ్‌లో పీడియాట్రిక్స్ చేశారు. అనంతరం అమెరికాకు వెళ్లి గ్యాస్ట్రో ఎంటరాలజిస్టుగా పేరు తెచ్చుకున్నారు. దాదాపు పదిహేడేళ్ల క్రితం చంద్రబాబు అమెరికాకు వెళ్లినప్పుడు డాక్టర్ రవి వేమూరుకు ఆయనతో పరిచయమైంది. ఆ కార్యక్రమంలో చంద్రబాబు.. ఎన్నారైల సేవలను తెలుగు నేలకు ఉపయోగించుకోవడంపై మాట్లాడారు. అది నచ్చి రవి వేమూరు వైద్య వృత్తికి రిటైర్మెంట్ ప్రకటించి సేవా కార్యక్రమాలవైపు మొగ్గుచూపారు. రాష్ట్ర విభజన అనంతరం చంద్రబాబు సీఎంగా అయ్యాక.. ఏపీఎన్నార్టీఎస్‌ను ఏర్పాటు చేసి ఆ బాధ్యతలను రవి వేమూరుకు అప్పజెప్పారు. చంద్రబాబు నమ్మకాన్ని నిలబెడుతూ ఆయన ఆ ఐదేళ్ల కాలంలో ఏపీఎన్నార్టీఎస్ ద్వారా విస్తృత సేవలందించారు. రాష్ట్రానికి ఎన్నో పెట్టుబడులు రావడంలో ఉపకరించారు. ప్రవాస తెలుగువారికి ఆలయాల సందర్శనలో ప్రాధాన్యమివ్వడం, న్యాయపరమైన అంశాల్లో, పాస్‌పోర్టులు, వీసాలు, జనన ధ్రువీకరణ పత్రాల వంటివి పొందడంలో సహకరించారు. పలు ఐటీ ప్రాజెక్టులకు ప్రభుత్వం పిలిచే టెండర్లలో పాల్గొనడానికిగాను.. ప్రవాస తెలుగువారికి చెందిన ఐటీ కంపెనీలకు ఏపీఎన్నార్టీ ద్వారా తోడ్పాటునందించారు. ఆయా కంపెనీలకు ప్రత్యేక లబ్ధి చేకూర్చగలిగారు. ఈ నేపథ్యంలోనే.. రవి వేమూరుకు సీఎం చంద్రబాబు మరోసారి అవకాశమిచ్చారు. రెండోసారి ఆ బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ రవి వేమూరుకు నమస్తే ఆంధ్ర తరపున శుభాకాంక్షలు.


# తుడా చైర్మన్‌గా దివాకర్ రెడ్డి!




తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ యువ నేత, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి గురించి జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా పరిచయం అక్కర లేదు. రియల్టర్‌గా డాలర్స్ గ్రూపు ద్వారా ప్రజలకు సుపరిచితమైన ఈ యంగ్ అండ్ డైనమిక్ లీడర్.. 2024 ఎన్నికలలో చంద్రగిరిలో టీడీపీ గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే డాలర్స్ దివాకర్ రెడ్డి కష్టానికి తగిన గుర్తింపునిస్తూ తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) చైర్మన్ పదవిని మంత్రి లోకేష్ అప్పగించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.

తిరుపతి రాజకీయాలలో డాలర్స్ దివాకర్ రెడ్డి ఉజ్వల భవిష్యత్తుకు తుడా చైర్మన్ పదవితో తొలి అడుగు పడిందని ఆయన అభిమానులు, అనుచరులు, శ్రేయోభిలాషులు అంటున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు చంద్రగిరి నియోజకవర్గం తరపున టీడీపీ టికెట్‌ను డాలర్స్ దివాకర్ రెడ్డి ఆశించారు. అయితే, పార్టీలో సీనియర్ నేతగా కొనసాగుతూ వస్తున్న పులివర్తి నాని వైపు టీడీపీ హై కమాండ్ మొగ్గు చూపింది. దీంతో పులివర్తి నాని గెలుపు కోసం డాలర్స్ దివాకర్ రెడ్డి అహర్నిశలు పాటుబడ్డారు. ఈ క్రమంలోనే లోకేశ్ దగ్గర గుర్తింపు తెచ్చుకున్నారు. ఫలితంగా ఆయన్ను తుడా చైర్మన్ చేస్తానని అప్పట్లోనే లోకేష్ హామీ ఇచ్చారు. అందుకే తిరుపతిలో ఎంతమంది టీడీపీ నేతలు పోటీపడ్డప్పటికీ డాలర్స్ దివాకర్ రెడ్డిని లోకేష్ గుర్తుపెట్టుకొని మరీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.

తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన డాలర్స్ దివాకర్ కు నమస్తే ఆంధ్ర తరపున శుభాకాంక్షలు.


NRT
AP Non Resident Telugu Society
మౌనంగానే ఎదగమని చేతల్లో చూపించిన
మనసున్న మా డాక్టర్ గారు
ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు వ్యవహారాలు,
సేవలు, పెట్టుబడుల సలహాదారు మరియు
ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా ఎంపికైన
శ్రీ రవి వేమూరు గారికి
అభినందన మందార మాల
SURENDRANATH PATHURI
NRI TDP, St.Louis
Director-India Association of St.Louis
Ex-Indian Navy

నమస్తే ఆంధ్ర.కామ్
VOICE OF TELUGU PEOPLE
NAMASTEANDHRA.COM
FOR THE STATE # OF THE STATE # BY THE STATE
JUN 2025




NAC వారి అద్భుత
వార్షికోత్సవ
ఆఫర్
₹152 తగ్గింపు*
ప్రతి గ్రాముకు
బంగారు ఆభరణాలపై
VA* లేదు
అన్ని
వజ్రాల ఆభరణాలపై
25%* తగ్గింపు
వెండి వస్తువుల VA పై
20% తగ్గింపు*
వెండి ఆభరణాలపై
* నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి
SUPER
THINK DIAMOND
JEWELLERY PURCHASE PLAN
ఒక నెల ఇన్‌స్టాల్‌మెంట్ ఉచితం | అద్భుతమైన ఆఫర్* |
మొదటి నెల ఇన్‌స్టాల్‌మెంట్ విలువ గల గిఫ్ట్ వౌచర్*
NAC
JEWELLERS
Crafting Bonds of Pure Love Since 1973
నెం.40, MG రోడ్, లబ్బీపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్
కస్టమర్ కేర్: 044 4399 6666 / +91 95974 57555
ఇప్పుడు ఆన్‌లైన్‌లో కొనండి www.nacjewellers.com

నమస్తే ఆంధ్ర.కామ్
VOICE OF TELUGU PEOPLE
NAMASTEANDHRA.COM
FOR THE STATE # OF THE STATE # BY THE STATE
JUN 2025

# ఇంత దిగజారుడా?

అమరావతి మహిళలు వేశ్యలా?
అనే వాడికి బుద్ధి లేదు..
అనిపించేవాడికైనా సిగ్గులేదా?
రాజధాని ప్రాంతంపై ఇంత విద్వేషమా?
ఓడినా జగన్ తీరు అంతే
అభివృద్ధికి అడ్డంకులు సృష్టించే యత్నం
ప్రపంచబ్యాంకు, ఏడీబీ నుంచి
మలి విడత రుణం రాకుండా ఎత్తులు
కొమ్మినేని, కృష్ణంరాజు అరెస్టుతో
తాడేపల్లి ప్యాలెస్‌లో భయాందోళనలు






చంద్రబాబు ప్రభుత్వం వచ్చీ రాగానే.. రాజధాని అమరావతి పునర్నిర్మాణంపై దృష్టి సారించింది. ఐదేళ్ల విధ్వంసం నుంచి దానిని బయటపడేసి.. కేంద్రం అండతో, ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ), కేంద్ర ప్రభుత్వ సంస్థ హడ్కో రుణసాయంతో పనులు ప్రారంభించింది. ప్రధాని మోదీ స్వయంగా మే 2వ తేదీన వచ్చి పనుల పునఃప్రారంభానికి పచ్చజెండా ఊపారు. టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం కల్పించడంతో పెట్టుబడులు తరలివస్తున్నాయి. రాజధాని అమరావతి పనులు మళ్లీ పట్టాలెక్కాయి. అయితే ఈ పనుల టెండర్లలో అవకతవకలు జరిగాయని.. అధిక ధరలకు టెండర్లు కట్టబెట్టారని జగన్ ఆరోపించారు. తానొస్తే రాజధాని ఉండదని చూచాయగా చెప్పారు. పెట్టుబడిదారులను భయపెట్టడమే ఆయన ఉద్దేశం. అయితే ఆయన గోడు పట్టించుకునేవారు లేకపోవడంతో వికృత క్రీడ ప్రారంభించారు. ఎనలిస్టు కృష్ణంరాజుతో అమరావతిని వేశ్యల రాజధాని అని చెప్పించారు. ఆయన ఇంతగా దిగజారతారని కనీసం వైసీపీ శ్రేణులు కూడా ఊహించలేదు. సాక్షి చానల్లో యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించిన డిబేట్‌లో కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'చంద్రబాబు అమరావతి దేవతల రాజధాని అంటున్నారు, కానీ ఇది సెక్స్ వర్కర్లకు నిలయం. ఇక్కడే ఎక్కువ మంది వేశ్యలు ఉన్నారు' అని నోరుపారేసుకున్నారు. దీనిని కొమ్మినేని వారించకపోగా.. వాళ్లు వచ్చి మీమీద పడతారేమోనని వ్యంగ్యంగా అన్నారు. 40 ఏళ్లకుపైగా జర్నలిజంలో ఉన్న వ్యక్తి నవ్వుతూ కృష్ణంరాజు వ్యాఖ్యలను సమర్థిస్తూ మాట్లాడడంతో చూసివారంతా విస్మయం చెందారు. దీనిపై రాజధాని మహిళలు భగ్గుమన్నారు. తమను అవమానించిన వారు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణంరాజుకు మహిళల చేతిలో చెప్పుదెబ్బలు తప్పవన్నారు. డిబేట్ నిర్వహించిన కొమ్మినేని కూడా తమకు క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. సాటి మహిళలను అగౌరవపరుస్తుంటే ఖండించకుండా ఉన్నందుకు సాక్షి అధినేత భారతీరెడ్డి కూడా బాధ్యురాలేనని, ఆమె కూడా మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి శ్రేణులు, మహిళలు, మహిళా సంఘాలు రోడ్లపైకి వచ్చి పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. పలు పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశాయి. రైతులు విజయవాడలోని కృష్ణంరాజు ఇంటిని ముట్టడించారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారు వస్తున్నారన్న సమాచారంతో కృష్ణంరాజు ఇంటి నుంచి పారిపోయారు. సాక్షి మీడియా కార్యాలయాల వద్ద మహిళల నిరసనను వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తప్పుబట్టారు. సంకరజాతి వారే ఇలాంటి పనులు చేస్తారని.. మరింత దారుణమైన, నీచమైన వ్యాఖ్యలు చేశారు. క్షమాపణ చెప్పకపోగా మరింత కించపరిచేలా వ్యాఖ్యానించడంతో మహిళల నిరసనలు మరింత తీవ్రమయ్యాయి.

### నిస్సిగ్గుగా సమర్థన

ఇంత నిరసనలు జరుగుతున్నా.. కృష్ణంరాజు గానీ, కొమ్మినేని గానీ, సాక్షి యాజమాన్యం గానీ క్షమాపణ చెప్పలేదు సరికదా.. సమర్థించుకునే ప్రయత్నం చేశారు. అజ్ఞాతంలో ఉన్న కృష్ణంరాజు ఓ వీడియో విడుదల చేశారు. తన వ్యాఖ్యలకు ఆధారాలున్నాయని.. టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలో వచ్చిందే చెప్పానన్నారు. అమరావతిలో అని నిర్దిష్టంగా తాను అనలేదని.. అమరావతి చుట్టుపక్కల ఉన్నారని అన్నానని బుకాయించాలని చూశారు. కానీ ఆ పత్రికలో అలాంటివేమీ లేవు. సెక్స్ వర్కర్లకు సంబంధించి కర్ణాటక నంబర్ వన్‌గా ఉందని.. ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయంటూ 2022నాటి నివేదికను అది ప్రస్తావించింది. అందులో ఎక్కడా అమరావతి ప్రస్తావన లేదు. రాష్ట్రం రెండో స్థానంలో ఉంటే అమరావతిని వేశ్యల రాజధాని అని ఎలా అన్నారు? అటు కొమ్మినేని కూడా లైవ్ డిబేట్‌లో తాను కూడా ఆ పత్రికలో చదివానన్నారు. క్షమాపణ మాత్రం చెప్పలేదు. ఇంకోవైపు.. రాజధాని ప్రాంతమైన తుళ్లూరు పోలీసు స్టేషన్లో కొమ్మినేని, కృష్ణంరాజు, సాక్షి యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు పలు సెక్షన్ల కింద నాన్‌బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి. తుళ్లూరు పోలీసులు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్టుల కాలనీకి వెళ్లి కొమ్మినేని నివాసంలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లో హాజరుపరచి.. అక్కడి నుంచి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడ తీసుకొచ్చారు. తొలుత రాజధానిలోని తుళ్లూరు పోలీసు స్టేషన్‌కు గానీ.. లేదంటే గుంటూరు గానీ తీసుకురావాలని భావించారు. అయితే ఈ ప్రాంతంలో తీవ్ర ఆగ్రహంతో ఉన్న మహిళలు దాడిచేసే అవకాశం ఉందని నిఘా విభాగం హెచ్చరించడంతో పోలీసులు విజయవాడలోనే ఆయన్ను రహస్య ప్రాంతంలో ఉంచారు. తుళ్లూరు తీసుకెళ్తే అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటాయన్న ఉద్దేశంతో.. రాత్రి పొద్దుపోయాక నల్లపాడు పోలీసు స్టేషన్‌కు తరలించారు. మంగళవారం ఉదయం ఆయన్ను మంగళగిరి కోర్టులో హాజరుపరుచగా.. న్యాయాధికారి రెండు వారాలు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా కొమ్మినేనిపై న్యాయాధికారి ప్రశ్నలవర్షం కురిపించారు. ఎనలిస్టు అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటే ఎందుకు అడ్డుకోలేదని నిలదీశారు. పరారీలో ఉన్న కృష్ణంరాజును కూడా పోలీసులు అరెస్టుచేశారు. అమరావతిపై తన వ్యాఖ్యలకు మహిళలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రధాన నిందితుడైన కృష్ణంరాజు ఏడో తేదీనే విజయవాడలోని తన ఇంటికి తాళం వేసి కుటుంబంతోపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే జూన్ 11న పోలీసులకు దొరికిపోయారు. ఆయన కారులో శ్రీకాకుళం నుంచి విశాఖ నగరం వైపు వస్తున్నారని తుళ్లూరు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఉన్నతాధికారులు విజయనగరం పోలీసులతో పాటు విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీకి ఉప్పందించారు. కృష్ణంరాజు కారు విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి దాటి విశాఖపట్నం జిల్లా భీమిలి మండల పరిధిలోని అమనాం జంక్షన్‌కు చేరుకుంది. అప్పటికే అక్కడ మాటువేసిన భీమిలి పోలీసులు ఆ వాహనాన్ని ఆపి కృష్ణంరాజును అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తుళ్లూరు పోలీసులకు అప్పగించారు. దీంతో కృష్ణంరాజును రోడ్డుమార్గంలో తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కోర్టు ఆయనకు కూడా 14 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఆయనలో ఎక్కడా పశ్చాత్తాపమే కనిపించలేదు. కొమ్మినేని సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. ఆయన నేరుగా వ్యాఖ్యలు చేయనందున బెయిల్ మంజూరుచేయాలని ఆదేశించింది.

### అప్పులు రాకుండా చేసేందుకే..

ప్రపంచబ్యాంకు, ఏడీబీ ఇప్పటికే ఒక వాయిదా కింద రాజధాని నిర్మాణానికి రూ.575 కోట్ల రుణం ఇచ్చాయి. రెండో వాయిదా త్వరలోనే విడుదలవుతుందని అంటున్నారు. పలు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు కూడా అమరావతికి తరలివస్తున్నాయి. సీఆర్‌డీఏ వాటికి భూములు సైతం కేటాయిస్తోంది. ఇది జగన్‌కు కంటగింపుగా మారింది. తానొస్తే అమరావతి రాజధానిగా ఉండదని చెబుతున్నా ఎవరూ లెక్కచేయడం లేదు. దీంతో ఆయన మరింత దిగజారుడు పనులకు దిగుతున్నట్లు కనబడుతోంది. అయితే కొమ్మినేనిని, కృష్ణంరాజును అరెస్టుచేసిన పోలీసులు అంతటితో ఆగరని.. సాక్షి యాజమాన్యం అంటే.. తన భార్యను అరెస్టు చేయొచ్చన్న ఆందోళన జగన్‌లో కనబడుతోందని అంటున్నారు. అందుకే పెద్దపెద్ద లాయర్లను రంగంలోకి దించి కొమ్మినేనికి బెయిల్ వచ్చేలా చేశారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. సుప్రీంకోర్టు పత్రికాస్వేచ్ఛను గౌరవించాలని బెయిల్ ఇచ్చే సందర్భంగా స్పష్టం చేయడంతో తమ జోలికి రాకపోవచ్చన్న ధీమా జగన్‌లో కనబడుతోందని.. అందుకే ప్రభుత్వంపై మరింత రెచ్చిపోయి మాట్లాడుతున్నారని అంటున్నాయి.



AP Non Resident Telugu Society
ARCTIC OCEAN
GREENLAND (DENMARK)
ALASKA (U.S.A.)
CANADA
U.S.A
ATLANTIC OCEAN
PACIFIC OCEAN
BRAZIL
అజాత శత్రువు.. వినయశీలి
మౌనం బంగారమన్న నానుడిని
నరనరానా జీర్ణించుకుని మాట్లాడకుండా
అనుకున్నది సాధించే కార్యశీలి
మా రవి వేమూరు గారు
ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు వ్యవహారాలు,
సేవలు, పెట్టుబడుల సలహాదారు మరియు
ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా ఎంపికైనందుకు
హార్దిక శుభాభినందనలు
కె. బుచ్చి రాం ప్రసాద్
రాష్ట్ర కన్వీనర్, బ్రాహ్మణ సాధికార సమితి
టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

# గేమ్ చేంజర్!

'తల్లికి వందనం' పథకం విజయవంతం
విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ
జగన్ హయాంలో ఇంటికి ఒక్కరికే
నేడు.. చదువుకుంటున్న వారందరికీ!
తల్లిదండ్రుల్లో అమితానందం
చంద్రబాబుకు పాలాభిషేకాలు






నవ్యాంధ్రలో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజలు చూపుతున్న కృతజ్ఞతాభివందనాలతో తడిసిముద్దవుతోంది. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న 'తల్లికి వందనం' కింద ప్రతి ఒక్క అమ్మ ఖాతాలో విద్యార్థి/విద్యార్థినికి రూ.13 వేల చొప్పున ఇంటర్ పిల్లల వరకు అందరికీ జమచేయడం పాలక పక్షాల శ్రేణులకు ఆనందోత్సాహాలివ్వగా.. వైసీపీ కార్యకర్తలకు, వారి అధినేత జగన్‌కు కడుపుమంటగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 67,27,164 మంది విద్యార్థులకు రూ.8,745 కోట్లు విడుదల చేశారు. గత ఏడాది జూన్ 12న గద్దెనెక్కగానే చంద్రబాబు ఈ పథకాన్ని అమలు చేస్తారని అందరూ ఆశించారు. అయితే ఖజానాలో చిల్లిగవ్వ లేకుండా జగన్ తుడిచిపెట్టేయడం.. ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేయడం.. రోడ్లు గుంతలుపడి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకోకపోవడం.. ఆయన చేసిన అప్పులు తీర్చడానికి పదేళ్లు కూడా చాలవని తేలడంతో.. తొలుత ఏం చేయాలో చంద్రబాబుకు పాలుపోలేదు. అయితే 13 ఏళ్లు సీఎంగా పనిచేసిన తన అనుభవాన్ని రంగరించి.. అభివృద్ధి పనుల ద్వారా సమకూరిన ఆదాయాన్ని సంక్షేమానికి మళ్లించారు. ఈ స్కీం సక్సెస్ గేమ్ చేంజర్ అవుతుందని టీడీపీ, జనసేన, బీజేపీ మాత్రమే కాదు.. వైసీపీ నేతలు, శ్రేణులు సైతం అంటున్నాయి. 'ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ అమ్మ ఒడి ఇస్తాం' అన్న హామీతో అధికారంలోకి వచ్చిన జగన్.. ఆ తర్వాత విద్యార్థుల లెక్క పక్కనపెట్టి, ఒక్కో విద్యార్థికి మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు అలా కాదు! 'ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు... చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం ఇస్తాం' అని చంద్రబాబు చెప్పడమే కాదు.. చేసి చూపించారు. అప్పటిలాగానే... విద్యాసంస్థల నిధి కోసం రూ.2వేలు మినహాయించుకుని, ఒక్కో విద్యార్థికి రూ.13 వేల చొప్పున, ఇంట్లో ఎంతమంది చదువుకుంటూ ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున తల్లుల ఖాతాలో జమ చేస్తున్నారు. దీంతో... ఆయా కుటుంబాలకు భారీగా లబ్ధి చేకూరింది. మరీ ముఖ్యంగా.. సంతాన లక్ష్ములకు లక్ష్మీ కటాక్షం లభించింది. ఐదారుగురు పిల్లలున్న తల్లుల ఖాతాల్లో రూ.65 వేలు, 78 వేలు జమయ్యాయి. ప్రభుత్వ అంచనా ప్రకారం... ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది చదువుకుంటున్న పిల్లలున్న కుటుంబాల సంఖ్య రాష్ట్రంలో లక్షల్లోనే ఉంది. రాష్ట్రంలో ఒక్కరు మాత్రమే చదువుకునే పిల్లలున్న కుటుంబాల సంఖ్య 18,55,760. ఇద్దరు పిల్లలున్న కుటుంబాల సంఖ్య 14,55,322. ముగ్గురు పిల్లలున్న తల్లులు 2,10,684. ఇక 20 వేల కుటుంబాల్లో నలుగురు పిల్లలున్నారు. ఖజానాలో సొమ్ముల్లేవని.. తల్లికి వందనం ఎగ్గొట్టి మొత్తం సొమ్మును అమరావతికే ఖర్చుచేస్తున్నారని.. టెండర్లలో ధరలు పెంచి దోచేస్తున్నారని జగన్ అండ్ కో తెగ ప్రచారం చేసింది. కానీ ఎంత మంది పిల్లలుంటే అందరికీ డబ్బులు పడడంతో ఆ బ్యాచ్ మొత్తం బిత్తరపోయింది. దీంతో రూ.2 వేలు మినహాయించుకోవడంపై విమర్శలు మొదలుపెట్టారు. అవన్నీ లోకేశ్ జేబుల్లోకి పోతున్నాయని జగన్ స్వయంగా ఆరోపించారు. దీనిపై లోకేశ్ మండిపడ్డారు. 24 గంటల్లో ఆధారాలు చూపకుంటే కోర్టుకెళ్తానని ఆయన హెచ్చరించారు. దీంతో వైసీపీ బ్యాచ్ నోరెత్తలేదు. ఇప్పుడు జనం చంద్రబాబుకు పాలాభిషేకాలు చేస్తుండడంతో కడుపుమంటతో వారు రగిలిపోతున్నారు. తప్పుడు సర్వేలు చేయించి.. కూటమికి వచ్చే ఎన్నికల్లో ముప్పు తప్పదని ప్రచారం చేయిస్తున్నారు. కానీ తల్లికి వందనం సక్సెస్, చంద్రబాబుపై ప్రజాభిమానం చూశాక ఈ పథకం గేమ్‌చేంజర్ కానుందని రాజకీయ వర్గాలు తేల్చిచెబుతున్నాయి.




### మార్గదర్శకాలివీ..


కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టంచేసింది. 2025-26లో 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపజేశారు. ఆ విద్యార్థుల తల్లులు 42,69,459 మంది. వీరి ఖాతాల్లో నగదు జమ చేశారు. ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు ప్రభుత్వం ఇస్తోంది. అయితే అందులో రూ.2 వేలు పాఠశాలలు, జూనియర్ కాలేజీల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ పనుల కోసం జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేసింది. దీంతో ఒక్కో విద్యార్థికి రూ.13 వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో జమయ్యాయి. గతంలో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు అమ్మఒడి వర్తించేది కాదు. ఇప్పుడు ఒకటో తరగతిలో చేరిన వారికి, జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ఫస్టియర్‌లో చేరిన వారికి కూడా పథకం వర్తింపజేస్తున్నారు. ఇంటింటి సర్వేలో కనిపించని 1,12,711 మందికి మరోసారి పరిశీలన అనంతరం పథకం అమలుచేస్తారు.

### ఇవ్వనిది ఇచ్చినట్లుగా నాడు జగన్ కనికట్టు

చేయనివి చేసినట్లు ప్రచారం చేసుకుని తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రయత్నించిన జగన్ అమ్మఒడిపైనా అదే మాయ చేశారు. ఒక్కో పిల్ల/పిల్లవాడికి రూ.15వేల చొప్పున ఇంట్లో ఇద్దరు పిల్లలకు వర్తింపజేస్తామన్నారు. కానీ గద్దెనెక్కాక ఒక్కరికే పరిమితం చేశారు. ఆ ఐదేళ్లలో నాలుగు సార్లు మాత్రమే అమ్మఒడి నిధులు విడుదల చేశారు. అందులో ప్రభుత్వం వచ్చిన ఏడు నెలల తర్వాత ఒక్క ఏడాది మాత్రమే రూ.15 వేలు ఇచ్చారు. మిగిలిన మూడేళ్లలో ఒకసారి రూ.14వేలు, చివరి రెండేళ్లు రూ.13 వేలు చొప్పున మాత్రమే తల్లుల ఖాతాల్లో జమ చేశారు. ప్రచారంలో మాత్రం వెనక్కి తగ్గలేదు. ఏటా 15 వేలు తల్లుల ఖాతాల్లో జమ చేసినట్లు ఊదరగొట్టారు. తమ హయాంలో రూ.26,010 కోట్లు ఇచ్చినట్లుగా జగన్ ప్రచారం చేసుకోగా.. వాస్తవంగా ఇచ్చింది రూ.23,833 కోట్లు మాత్రమే. తొలిసారి రూ.15 వేలు ఇచ్చినప్పుడు.. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణకు రూ.వెయ్యి చొప్పున స్కూళ్లకు



ఇవ్వాలని సూచించారు. చాలా మంది ఇవ్వలేదు. ఇలా అడిగితే ఇవ్వరని.. దానిని మినహాయించుకుని తర్వాతి ఏడాది రూ.14 వేలు మాత్రమే ఇచ్చారు. ఆ తర్వాతి సంవత్సరం మరుగుదొడ్ల నిర్వహణ నిధి (టీఎంఎఫ్) కింద రూ.వెయ్యి, పాఠశాలల నిర్వహణ నిధి(ఎస్ఎంఎఫ్) కింద మరో రూ.వెయ్యి కోత పెట్టి రూ.13 వేలే ఖాతాల్లో జమ చేశారు. చివరి ఏడాది కూడా రూ.13 వేలు మాత్రమే తల్లులకు ఇచ్చారు. ఇక ఎన్నికల పేరుతో చివరి ఏడాది అమ్మఒడి నిధులు ఇవ్వలేదు. చివరి సంవత్సరం ఎగ్గొట్టాలన్న ఉద్దేశంతో అమ్మఒడి నిధులు విడుదల చేసే నెలను మార్చారు. మొదటి రెండేళ్లు జనవరిలో విడుదల చేయగా.. మూడో ఏడాది నుంచి జూన్‌కు మార్చారు. దీంతో రెండు, మూడు విడతల మధ్య ఏడాదిన్నర గ్యాప్ వచ్చింది. ఫలితంగా ఐదో విడత నిధుల విడుదల సమయానికి ఎన్నికలు వచ్చాయి. అలా కాకుండా మొదటి రెండేళ్లు ఇచ్చినట్లుగా జనవరిలోనే అమ్మఒడి ఇచ్చి ఉంటే జగన్ హయాంలో ఐదేళ్లలో ఐదుసార్లు తల్లులకు పథకం వర్తించేది. పైగా ఆయన పాలనలో 12 లక్షల మంది విద్యార్థులు చదువు మానేశారు. రాష్ట్రంలో 88 లక్షల మంది విద్యార్థులు ఉంటే కేవలం 42 లక్షల మందికి మాత్రమే అమ్మఒడి అందించారు. కూటమి ప్రభుత్వం మాత్రం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం అందిస్తోంది. జగన్ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా రూ.3,400 కోట్లు బకాయిపెట్టి పోయారు. ఈ బకాయిలను అంచెలంచెలుగా చంద్రబాబు ప్రభుత్వం చెల్లిస్తోంది. వీటన్నిటినీ గాడిలో పెట్టి.. ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఆర్థిక ఇబ్బందులను ప్రజలు సైతం అర్థం చేసుకుంటున్నారు. అందుకే ప్రభుత్వానికి సంపూర్తిగా సహకరిస్తున్నారు. ఇదే జగన్ బ్యాచ్‌ను భయపెడుతోంది.


NRT
AP Non Resident Telugu Society
మౌనంగానే ఎదగమని.. చేతల్లో చూపించిన మనసున్న
మా డాక్టర్ గారు ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు వ్యవహారాలు,
సేవలు, పెట్టుబడుల సలహాదారు మరియు
ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా ఎంపికైన
శ్రీ రవి వేమూరు గారికి
అభినందన మందార మాల
రాధాకృష్ణ రావి
ప్రెసిడెంట్, ఎన్.ఆర్.ఐ టీడీపీ, గల్ఫ్ కౌన్సిల్

# భక్తి శ్రుతిమించి..!

## డీజీపీ కావలసిన ఐపీఎస్ కటకటాల వెనక్కి
## ఐపీసీని కాదని వైసీపీకి పీఎస్ఆర్ సెల్యూట్
## జగన్ సీఎంగా ఉన్న ఐదేళ్లలో 4 కీలక పోస్టులు
## టీడీపీ నేతలే టార్గెట్‌గా కేసులు
## సినీ నటి జెత్వానీని వేధించడంలో కీలక పాత్ర
## వెంటాడిన నాటి పాపాలు.. అరెస్టయి జైలుపాలు

సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు జగన్ ఐదేళ్ల హయాంలో నాలుగు కీలక పోస్టుల్లో పనిచేశారు. టీడీపీ నేతలే టార్గెట్‌గా.. వారిని కేసుల్లో ఇరికించేందుకు అవసరమైన పదవుల్లో ఆయన్ను కూర్చోబెట్టారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డిని ఇబ్బంది పెట్టేందుకు రవాణా శాఖ కమిషనర్ పోస్టు.. ఏపీపీఎస్సీ చైర్మన్ ఉదయ్ భాస్కర్‌ను వేధించేందుకు కమిషన్ కార్యదర్శి పదవి, అచ్చెన్నాయుడి అరెస్టు కోసం ఏసీబీ చీఫ్, జగన్ పొలిటికల్ ఎజెండా అమలుకోసం నిఘా చీఫ్ పదవులు చేపట్టారు. కాలం కలిసివస్తే పోలీస్ బాస్ కావలసిన ఈయన.. చట్టానికి, రాజ్యాంగానికి విధేయుడిగా ఉండాల్సిన ఈ ఐపీఎస్.. జగన్ పట్ల అలవిమాలిన స్వామిభక్తి ప్రదర్శించారు. వీర విధేయుడిగా మారిపోయి, 'వైపీఎస్' అధికారిగా రూపాంతరం చెందారు. జిందాల్ స్టీల్స్ అధినేత సజ్జన్ జిందాల్‌ను లైంగిక వేధింపుల కేసు నుంచి తప్పించడానికి.. ముంబైలో ఆ కేసుపెట్టిన మోడల్/నటి కాదంబరి జెత్వానీని తప్పుడు కేసులో ఇరికించి.. ముంబైలో అరెస్టుచేసి ఇబ్రహీంపట్నం తీసుకొచ్చి.. అక్రమంగా నిర్బంధించడం.. ఆ తర్వాత 40 రోజులు ఆమెను, ఆమె తల్లిదండ్రులను జైల్లో పెట్టడం వెనుక పీఎస్ఆర్‌దే కీలక పాత్ర. 30 ఏళ్లుగా ఐపీఎస్ అధికారిగా పనిచేసిన ఆయన చట్టాన్ని వీసమెత్తు గౌరవించలేదు. మహిళల భద్రత చూడాల్సిన పోలీసు అధికారి.. జెత్వానీని వేధించేందుకు కుట్ర పన్నారు. ఈ కేసులో అరెస్టయి జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న ఆయన.. ఇటీవల హైకోర్టు సూచన మేరకు అనారోగ్య కారణాలతో బెయిల్ పొంది హైదరాబాద్ చెక్కేశారు. ఈ నెలాఖరులో తిరిగి జైల్లో లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది.

### ఆది నుంచీ వివాదాస్పదుడే..

పీఎస్ఆర్‌ది మొదటి వివాదాస్పద చరిత్రే. కర్నూలు, గుంటూరు, ఖమ్మం జిల్లాల్లో ఎస్పీగా పనిచేసిన పీఎస్సార్‌కు హనుమంతుడికి ఉన్నంత ధైర్యం ఉండేవారు. అదే ధైర్యంతో విజయవాడ పోలీస్ కమిషనర్‌గా తనదైన పనితీరుతో దూసుకెళ్లారు. కానీ.. ఒక మహిళ ఫోన్‌కు పంపిన సందేశాలు, ఫోన్ సంభాషణలు బహిర్గతం కావడంతో అభాసుపాలయ్యారు. ప్రస్తుతం విజయవాడ జైలులో రిమాండులో ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఈ వ్యవహారాన్ని బట్టబయలు చేయడంతో ఆయన కేంద్ర సర్వీసులకు వెళ్లిపోయారు. 2019లో వైసీపీ ప్రభుత్వం రాగానే మళ్లీ రెక్కలు కట్టుకుని రాష్ట్రంలో వాలిపోయారు. జగన్ ఆయన్ను చంద్రబాబు, టీడీపీ నేతలపై అస్త్రంగా ఉపయోగించారు. జగన్ మదిలో ఏముందో గ్రహించిన పీఎస్ఆర్.. ఆయన ఆశించిన దానికంటే ఎక్కువ అరాచకాలు సాగించారు. ఏసీబీ డీజీగా ఉన్నప్పుడు మరింత చెలరేగిపోయారు. అప్పటి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడిని అరెస్టు చేసి... ఆపరేషన్ చేయించుకున్నానని చెప్పినా వినకుండా శ్రీకాకుళం నుంచి విజయవాడ వరకు వందల కిలోమీటర్ల దూరం వాహనంలో బలవంతంగా తీసుకొచ్చారు. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టాక మరింత రెచ్చిపోయారు. జగన్ పొలిటికల్ ఎజెండాను అమలు చేయడమే లక్ష్యంగా వ్యవహరించారు. 'అధినేత' ఆదేశాల మేరకు కొందరు వైసీపీ ఎమ్మెల్యేలను సైతం బెదిరించారు. తన ఫోన్ ట్యాప్ చేసి వేధింపులకు గురి చేశారంటూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి (అప్పట్లో వైసీపీ)



కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టించింది. ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం చేసిన ఉద్యోగ సంఘ నేత సూర్యనారాయణ తలకు తుపాకీ పెట్టి బెదిరించి పీఎస్ఆర్ బరితెగించారని ఆరోపణలు వచ్చాయి. సీఐడీ కస్టడీలో తన 'టార్చర్'కు పథక రచన చేసింది, అమలును పర్యవేక్షించింది ఆయనేనని అప్పటి వైసీపీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొనడం గమనార్హం. ఇక... వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవడంలోనూ ఆయన క్రియాశీలంగా







వ్యవహరించారు. ఐపీఎస్ అధికారిగా 30 ఏళ్ల వివిధ హోదాల్లో పనిచేసిన డీజీపీ ర్యాంకు అధికారి.. విధి నిర్వహణలో కుట్రలు చేసి అరెస్టు కావడం ఇదే మొదటిసారి. అవినీతికి పాల్పడి, విధి నిర్వహణలో అధికార దుర్వినియోగం చేసి అరెస్టయిన అధికారులు ఉన్నప్పటికీ... ఐపీసీ బదులు 'వైపీసీ' చట్టం అమలు చేసి చిక్కుల్లో పడి సస్పెండైన మొదటి ఐపీఎస్ అధికారి ఈయనే కావడం గమనార్హం.

### కంచే చేను మేసిన చందంగా..

ప్రజల భద్రత కోసం పనిచేయాల్సిన పోలీసులు చట్టానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే అది వ్యక్తిగత నేరం కాదు.. న్యాయవ్యవస్థపై చేసిన దాడితో సమానం.. ఇది వ్యవస్థను నాశనం చేసే తీవ్రమైన తప్పిదం.. ఒక్క మాటలో చెప్పాలంటే.. కంచే చేను మేసినట్లు! జెత్వానీపై తప్పుడు కేసులు బనాయించి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తీవ్ర వేధింపులకు పాల్పడిన కేసులో రెండో నిందితుడిగా ఉన్న పీఎస్ఆర్ ఆంజనేయులు.. నిఘా విభాగం అధిపతిగా తన పదవిని దుర్వినియోగం చేశారని సీఐడీ రిమాండ్ రిపోర్టులో ఆరోపించింది. ఆయన తన అధికారాన్ని అడ్డు పెట్టుకుని మిగతా పోలీసు అధికారులను 'ఆటబొమ్మలు'గా మార్చేశారని తెలిపింది. ముంబైలో నివసిస్తున్న జెత్వానీ, ఆమె తల్లిదండ్రులను 2024 ఫిబ్రవరి 3న విజయవాడ డీసీపీ(అప్పట్లో) విశాల్ గున్ని నేతృత్వంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులు పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోనే చోటు చేసుకున్నాయి.

ఒంటరి ప్రదేశంలో ఆమెను నిర్బంధించడం.. ఆమె గౌరవానికి భంగం కలిగించే చర్య. ఈ కేసు తన మెడకు చుట్టుకోవడంతో విశాల్ గున్ని గత ఏడాది సెప్టెంబరులో సెల్ఫ్ డిక్లరేషన్ ఇచ్చారు. 'ఆ ఏడాది జనవరి 31న తాడేపల్లిలోని అప్పటి ముఖ్యమంత్రి జగన్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పీఎస్ఆర్ నన్ను ముంబై వెళ్లి వారిని అరెస్టు చేసి తీసుకురావాలని ఆదేశించారు. విశాఖపట్నం రేంజ్ డీఐజీగా నాకు వచ్చిన పోస్టింగ్‌ను నిలిపివేస్తానని హెచ్చరించారు' అని ఆయన అందులో పేర్కొన్నారు. ఫోన్ కాల్ డిటెయిల్స్ రికార్డులు కూడా ఈ కేసుకు బలమైన ఆధారంగా మారాయి. సీతారామాంజనేయులు, విశాల్ గున్ని, నాటి బెజవాడ కమిషనర్ కాంతి రాణా తాతా మధ్య జరిగిన సంభాషణల ఆధారంగా కుట్ర బయటపడింది. అయితే డీజీ స్థాయిలో ఉన్న తనను ఎవరూ టచ్ చేయలేరన్న ధీమాతో ఉన్న పీఎస్ఆర్‌ను హైదరాబాద్‌లోని ఆయన వియ్యంకుడి ఇంట్లో పోలీసులు అరెస్టుచేశారు. అక్కడి నుంచి మొయినాబాద్ మండలం అమ్మాదాపూర్‌లో ఆయన కట్టుకున్న ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లి... సోదాలు నిర్వహించారు. కొన్ని పత్రాలు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణకు ఆయన ఏ దశలోనూ సహకరించలేదు. జెత్వానీ అక్రమ అరెస్టుతో తనకు సంబంధమే లేదు పొమ్మన్నారు. జెత్వానీని బ్యాడ్ లేడీగా చిత్రించే ప్రయత్నం చేశారు.


### చంద్రబాబుకు వేధింపులు..

విపక్ష నేతగా ఉన్న చంద్రబాబును జగన్ హయాంలో అర్ధరాత్రి అరెస్టు చేశారు. ఏ కేసు పెట్టారో తెలియదు.. ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పలేదు. 'మాతో రావలసిందే' అంటూ ఏడుపదుల వయసున్న చంద్రబాబును రాత్రికి రాత్రి రోడ్డు మార్గంలో నంద్యాల నుంచి విజయవాడకు తరలించారు. విజయవాడ సీఐడీ కార్యాలయంలో సాధారణ చెక్క కుర్చీపై గంటల కొద్దీ కూర్చోబెట్టారు. దాదాపు మూడు రోజులు ఆయనకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. అప్పటి నిఘా చీఫ్ పీఎస్ఆర్ ఈ తతంగం మొత్తం నడిపించారు. పదో తరగతి పరీక్ష ప్రశ్న పత్రాలు లీకైనట్లు కేసు పెట్టి మాజీ మంత్రి పి.నారాయణను హైదరాబాద్ నుంచి చిత్తూరు వరకు తీసుకెళ్లారు. అదికూడా... కుమారుడి సంవత్సరీకం జరిపి తిరిగి వెళ్తున్న ఆయన్ను కారు ఆపి మరీ అదుపులోకి తీసుకున్నారు.


### పీఎస్ఆర్‌కు స్త్రీ గండం

కొందరికి వాహన గండం ఉంటుంది. మరికొంతమందికి జలగండం ఉంటుంది. పీఎస్ఆర్‌కు మాత్రం స్త్రీ గండం ఉన్నట్లు స్పష్టమవుతోంది. మహిళల విషయంలోనే ఆయన పరువు రెండు సార్లు బజారున పడింది. ఈ రెండు ఘటనలూ విజయవాడ కేంద్రంగానే జరగడం గమనార్హం.

ఉమ్మడి రాష్ట్రంలో 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ సంవత్సరం విజయవాడ పోలీసు కమిషనర్‌గా పీఎస్ఆర్ ఆంజనేయులు నియమితులయ్యారు. ఆనాడు గన్నవరం నియోజకవర్గం పోలీసు కమిషనరేట్ పరిధిలో ఉండేది. అప్పుడు అక్కడ టీడీపీ తరపున వల్లభనేని వంశీమోహన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆ రోజుల్లో వంశీ వాహనంలో బయటకు బయలుదేరితే ఒక భారీ కాన్వాయ్ ఉండేది. ఆయన కారు కాకుండా మరో ఆరేడు కారులు వెనుక, ముందు ఉండేవి. దీనిపై పీఎస్ఆర్ పంజా విసిరారు. వంశీ కాన్వాయ్‌లో వాహనాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. దీంతో వారిద్దరి మధ్య వైరానికి బీజం పడింది. తర్వాత ఒక సెటిల్‌మెంట్ వ్యవహారం వారి మధ్య దూరాన్ని మరింతగా పెంచిందని చెబుతుంటారు. అన్నపూర్ణ ప్యాకర్స్ విషయంలో ఒక వర్గానికి వంశీ కొమ్ము కాయగా, మరో వర్గానికి పీఎస్ఆర్ అభయం ఇచ్చారు. ఈ విషయంలోనూ ఇద్దరూ ఎక్కడా తగ్గకుండా ఒకరికొకరు హెచ్చరికలు చేసుకున్నారు. ఇది జరిగిన కొన్నాళ్లకు ఒక మహిళా వైద్యురాలు తెర ముందుకు వచ్చింది. పోలీసు కమిషనర్‌గా ఉన్న పీఎస్ఆర్ తనను లైంగికంగా వేధిస్తున్నారని ఆమె ఆరోపణలు చేశారు. ఆయన తన ఫోనుకు పంపిన సందేశాలను ఉన్నతాధికారులకు చూపించారు. సెటిల్‌మెంట్ వ్యవహారంతోపాటు కాన్వాయ్‌ల విషయంలో పీఎస్ఆర్ తీరుతో గుర్రుగా ఉన్న వంశీ ఆ మహిళా డాక్టర్‌ను ఆయన పైకి ఒక బాణంలా వదిలారని ప్రచారంలో ఉంది. అప్పటి పోలీసు ఉన్నతాధికారులు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. పీఎస్ఆర్‌ను ఆగమేఘాలపై బదిలీ చేశారు. ఆ తర్వాత మళ్లీ జెత్వానీ కేసులో పరువు పోగొట్టుకోవడమే గాకుండా ఏకంగా జైలుపాలయ్యారు.


NRT
AP Non Resident Telugu Society
మందస్మిత వదనం.. స్మితపూర్వ భాషణం
వినయమే సహజ అలంకారంగా భాసిల్లే
శ్రీ రవి వేమూరు గారు
ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు వ్యవహారాలు,
సేవలు, పెట్టుబడుల సలహాదారు మరియు
ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా
ఎంపికైనందుకు శుభాకాంక్షలు
శశి దొప్పలపూడి
ఎన్ఆర్ఐ టీడీపీ
సిలికాన్ వ్యాలీ, యూ.ఎస్.ఏ


సిలికానాంధ్ర
మనబడి
(అమెరికా మరియు కెనడాలో ACS-WASC గుర్తింపు పొందిన ఏకైక తెలుగు విద్యాలయం)
ACCREDITED
18+ సంవత్సరాలు
40+ రాష్ట్రాలు
10+ దేశాలు
తెలుగు
చదవడం, వ్రాయడం
మాట్లాడడం
నేర్చుకోండి
100,000+ విద్యార్థులు
2000+ భాషా సేవకులు
300+ మనబడి కేంద్రాలు
తరగతుల నమోదు ప్రారంభమైనది
బాలబడి*
ప్రవేశం
ప్రసూనం
ప్రకాశం
ప్రమోదం
ప్రభాసం
ప్రబోధం
* BALABADI admissions are open throughout the year
క్రొత్త విద్యార్థులు
● 4 - 6 సం॥ బాలబడి - 1
● 6 సం॥ బాలబడి - 2
లేదా ప్రవేశం(తల్లిదండ్రుల ఇష్టం)
● 7+ సం॥ ప్రవేశం
గుర్తింపు
● పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గుర్తింపు
● అమెరికాలోని వివిధ స్కూల్ డిస్ట్రిక్ట్‌లలో ప్రపంచభాషగా (World Language Credit) గుర్తింపు
● ప్రఖ్యాత WASC సంస్థచే గుర్తింపు
కార్యక్రమాలు
పిల్లల పండుగ, తెలుగు మాట్లాట, బాలానందం, పలుకుబడి,
తెలుగుకుపరుగు, పద్యనాటకం బాలమిత్ర, బాలచంద్రిక
మనబడి కేంద్రాలు
మీ ఇంటి నుండి
5 మైళ్ళ లోపు
సృజనాత్మక పాఠాలతో సరిక్రొత్త పుస్తకాలు!
సెప్టెంబర్ 6 నుండి తరగతులు ప్రారంభం
బాలరంజని
తెలుగు సాధన కోసం - కథలు, పాటలు, ఆటలతో ఉచితంగా ఆప్!
మనబడిలో చేర్పిద్దాం - తెలుగు భాష నేర్పిద్దాం
For more details and to register:
manabadi.siliconandhra.org
info@manabadi.siliconandhra.org
1-844-626-BADI (2234)
Follow us on :


N₹T
AP Non Resident Telugu Society
ఎన్నెన్ని శిఖరాలు అధిరోహించినా..
అణిగి మణిగి ఉండే సౌశీల్య సౌమనస్కుడు..
మా రవి వేమూరు గారు
ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు వ్యవహారాలు,
సేవలు, పెట్టుబడుల సలహాదారు మరియు
ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా
ఎంపికైనందుకు శుభాకాంక్షలు
శ్రీకాంత్ దొడ్డపనేని
ఎన్ఆర్ఐ టీడీపీ
సిలికాన్ వ్యాలీ, యూ.ఎస్.ఏ

సిలికానాంధ్ర మన బడి



అమ్మ ప్రేమంత తీయనైనదే అమ్మభాష కూడా! అలాంటి అమ్మభాషను ఖండాంతరాలు దాటి వెళ్తే మాత్రం మరచిపోతామా.. మరింత ప్రేమ పెంచుకుంటాంగానీ!! ఆ ప్రేమ.. ఆయనకు అందరికంటే చాలా ఎక్కువ. అందుకే.. తెలుగుకు దూరమవుతున్న రేపటి తరం తెలుగు బిడ్డలను చూసి ఆయన చలించిపోయారు. అమ్మభాషను తిరిగి ఆ బిడ్డల దరికి చేర్చాలనుకున్నారు. 'సిలికానాంధ్ర మన బడి'తో దానిని ఆచరణలో పెట్టారు. ఆయనే 'సిలికానాంధ్ర మన బడి' అధ్యక్షుడు, డీన్.. రాజు చమర్తి. ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల గ్రామంలో పుట్టి.. అమెరికాకు వెళ్లి.. అత్యున్నత స్థాయికి ఎదిగి.. మాతృభాష అయిన తెలుగును విశ్వవ్యాప్తం చేయాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారు. 150 మంది పిల్లలతో అమెరికాలో మొదలుపెట్టి.. 18 ఏళ్లుగా 'మనబడి'ని ముందుండి నడిపిస్తున్నారు. అమెరికాతోపాటు మరో 12 దేశాల్లో 12,500 మంది పిల్లలకు తెలుగు నేర్పిస్తున్నారు. భాషతోపాటు తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు పాటుపడుతున్నారు. 'భాషా సేవయే.. భావితరాల సేవ' అనే నినాదంతో.. భవిష్యత్తు తరాలకు తెలుగు వారసత్వాన్ని అందించే లక్ష్యంతో పనిచేస్తున్న **రాజు చమర్తి** ప్రస్థానం, ఆయన అనుభవాలు, లక్ష్యాలు ఆయన మాటల్లోనే..

# అమ్మభాష ముద్దుబిడ్డ

## తెలుగు భాషా సైనికుడు రాజు చమర్తి

> "అందరికీ తెలుగు రావాలనేదే నా లక్ష్యం. మనకు ఏది నచ్చింది, మనకు ఏది ముఖ్యమనేది ఎంచుకుంటూ మరికొంత మందికి తెలుగు నేర్పించాలనేదే లక్ష్యం."

**■ మీ స్వగ్రామం ఎక్కడ? ఎక్కడ చదువుకున్నారు?**


మాది తిరుపతి దగ్గర వడమాలపేట గ్రామం. తిరుపతి నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. 8వ తరగతి వరకు అక్కడే చదువుకున్నాను. అప్పుడు సెంట్రల్ గవర్నమెంట్ మెరిట్ ఎగ్జామ్ ఒకటి రాసి.. ఎంపికై బాంబేలో రెండేళ్లు, నాసిక్‌లో రెండేళ్లు చదివాను. ఆ తరువాత అనంతపూర్ జేఎనటీయూ ఇంజనీరింగ్ కాలేజీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో బీటెక్ చేశాను.

**■ అనంతపూర్ నుంచి అమెరికా ప్రయాణం ఎలా?**

ఇంజనీరింగ్ తరువాత కంప్యూటర్ సైన్స్‌లో ఎంఎస్‌గానీ, ఎంటెక్‌గానీ చేయాలని ఉండేది. భారతదేశంలో అప్పట్లో కంప్యూటర్ సైన్స్ చదువుకునే అవకాశాలు తక్కువగా ఉండేవి. దాంతో అమెరికాకు వచ్చి టెక్సాస్‌లోని యూనివర్సిటీలో చదివాను. బెస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్‌గా గుర్తింపు పొందాను. తరువాత ఉద్యోగం సాధించి సిలికాన్ వ్యాలీకి వెళ్లి అక్కడే స్థిరపడ్డాను. ఇక్కడ స్థిరపడి 30 ఏళ్లకు పైనే అయింది. ఇంజనీర్ నుంచి ప్రొఫెషనల్‌గా మేనేజర్, డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ స్థాయికి వెళ్లాను. మరోవైపు కుటుంబం. భార్య, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. ఇంకోవైపు సిలికానాంధ్ర అనే లాభాపేక్ష రహిత సంస్థలో ఒక సైనికుడిగా పనిచేస్తున్నాను. 2001 నుంచి మూడు ప్రయాణాలూ సమాంతరంగా సాగుతూ వచ్చాయి. 2007లో సిలికానాంధ్ర మనబడి పెట్టినప్పటి నుంచి అందులో పాలుపంచుకుంటున్నాను.

**■ అసలు ఆ ఆసక్తి ఎందుకు కలిగింది?**

మొదట్నుంచీ నాకు చదువంటే చాలా ఆసక్తి. పల్లెటూరు నుంచి వెళ్లి ప్రభుత్వం కల్పించిన అవకాశంతో పెద్ద పెద్ద సంస్థల్లో చదువుకున్నందున.. ఈ విద్యా విధానాలు ఎలా రూపొందించాలి, ఇవి విజయవంతంగా ఎలా కొనసాగుతాయి అనే దానిపై కొంత అనుభవం, ఆసక్తి ఉన్నందున మనబడిలోహొచేరాను. మన శక్తిని, అనుభవాన్ని దీనికి అందించాలి అనుకున్నాను. మా పిల్లలతోపాటు మరికొంత మందికి తెలుగు నేర్చుకునే అవకాశం కల్పించాలని భావించాను. 2007 నుంచి 18 ఏళ్లుగా మన బడికి అధ్యక్షుడిగా, డీన్‌గా వ్యవహరిస్తున్నాను. సిలికానాంధ్ర మనబడిని 150 మంది పిల్లల నుంచి అమెరికాలో 12,500 మంది పిల్లల్ని తెలుగు నేర్చుకునే స్థాయికి తీసుకొచ్చాం. స్వచ్ఛందంగా భాషా సైనికులను తయారు చేస్తూ, 2500 మందిని వాలంటీర్లుగా, గురువులుగా, సమన్వయకర్తలుగా తయారుచేసి, దీన్ని ఒక పెద్ద వ్యవస్థలా తయారు చేశాం. అమెరికాలో 35 రాష్ట్రాల్లో, అమెరికా బయట 12 దేశాల్లో సిలికానాంధ్ర మనబడికి ఉన్నతమైన ప్రమాణాలను, గౌరవాన్ని ఏర్పాటు చేసుకున్నాం. తెలంగాణకు కేసీఆర్ సీఎంగా






ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ప్రపంచ మహాసభలు జరిగినప్పుడు అక్కడికి వచ్చిన భారత రాష్ట్రపతి.. సిలికానాంధ్ర మనబడి గురించి, చేస్తున్న సేవల గురించి ప్రస్తావించారు. అంటే మేం ఇక్కడ ఏ స్థాయిలో దీనిని నడుపుతున్నామో అర్థం చేసుకోవచ్చు.

■ **మనబడిలో చేరే విద్యార్థులకు ఏయే అంశాలు నేర్పిస్తారు?**

అక్షరాల దగ్గర్నుంచి అన్నీ నేర్పిస్తాం. 4 నుంచి 6సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు బాలబడి తరగతులు. అందులో ఆటలు, పాటలు, మాటలతో భాషపై ఆసక్తి కలగజేస్తాం. 6 సంవత్సరాలు పైబడిన పిల్లలకు 4 రకాలు.. ప్రసూనం, ప్రకాశం, ప్రమోదం, ప్రబోధం అంటూ అక్షరాల దగ్గర్నుంచీ గుణింతాలు, ఒత్తులు, వ్యాకరణాంశాలు, లేఖా రచన, ఆంగ్లం నుంచి తెలుగుకు, తెలుగు నుంచి ఆంగ్లలోంకి తర్జుమా చేయడం, ఛందోబద్ధంగా పద్యాలు, వ్యాసాలు, సమీక్షలు రాయగలగడం నేర్పిస్తాం. ఈ దశలన్నీ పూర్తి చేసుకున్న పిల్లలు ఇప్పుడు సొంతంగా పద్యాలు రాస్తున్నారు. చాలా మంది ఆమెరికాలో రేడియో జాకీలుగా పనిచేస్తున్నారు. కొంత మంది పిల్లలు అవధానం కూడా నేర్చుకుంటున్నారు.

■ **దీనిని ఏ స్థాయి దాకా తీసుకెళ్లాలనేది మీ లక్ష్యం?**

ప్రబోధం పూర్తి చేసుకునే పిల్లల ప్రతిభ డిగ్రీ స్థాయిలో ఉంటుందని మా పాఠ్యప్రణాళికను చూసినవారు చెబుతున్నారు. సిలికానాంధ్ర మనబడికి హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం గుర్తింపు ఉంది. వారు ప్రతి సంవత్సరం ఇక్కడికి వచ్చి పరీక్షలు పెడుతుంటారు. మా పాఠ్యప్రణాళిక చాలా కఠినంగా ఉంటుందని కూడా చెబుతుంటారు.

■ **భాష మాత్రమే కాకుండా మనబడి ద్వారా వేరే కార్యక్రమాలేవైనా చేస్తుంటారా?**

తెలుగు చదవడం, రాయడం, మాట్లాడమే కాకుండా.. మన సంస్కృతి, సంప్రదాయాలు పిల్లలకు తెలిసే విధంగా నీతికథలు, నీతిపద్యాలు నేర్పిస్తాం. పిల్లలు మంచి పౌరులుగా, మంచి నాయకులుగా ఎదగడానికి కావాల్సిన అంశాలను పార్యప్రణాళికలో పొందుపరిచాం. భాషకు సంబంధించి కార్యక్రమాలు చేయిస్తాం. అలాగే.. మనబడి పిల్లల పండుగలు నిర్వహిస్తాం. ఇందులో భాగంగా.. ప్రతి ఒక్కరూ వేదికపైకి వచ్చి ఒక నాటకం వేయాలి. పద్యనాటకాన్ని రాగయుక్తంగా ప్రదర్శించాల్సి ఉంటుంది. బుర్రకథ, హరికథ చెప్పగలగడం పద్యాలు, వాటికి తాత్పర్యం చెప్పడం వంటివి చేయాలి. ఇవే కాకుండా.. బాలానందం పేరుతో రేడియో కార్యక్రమాలు నిర్వహిస్తాం. తెలుగులో మాటల పోటీలు పెడతాం. అంతర్జాతీయ స్థాయిలో ఈ పోటీలు నిర్వహించి బహుమతులు కూడా ఇస్తాం. బాలచంద్రిక పేరుతో ఉచితంగా పద్యాలు, కవితలు, కథలు, నాటకాలు రాయడంపై శిక్షణ ఇస్తాం. బాలరంజని అనే పేరుతో సిలికానాంధ్ర మనబడి యాప్ ఉంటుంది. ఇంటికి వెళ్లాక నేర్చుకోవడానికి ఆ యాప్ అందుబాటులో ఉంటుంది. తెలుగు–పరుగు అనే కార్యక్రమం నిర్వహిస్తాం. తెలుగు భాషను ప్రాచీన భాష స్థాయి నుంచి ప్రపంచ భాష స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రయత్నం చేస్తున్నాం. 18 ఏళ్లలో ఎండ వచ్చినా, వాన వచ్చినా, కొవిడ్ వచ్చినా.. ఇలా ఏది వచ్చినా ఆపకుండా యజ్ఞంలా దీనిని కొనసాగిస్తున్నాం.

■ **బయటి దేశాల వారికి ఎలా నేర్పిస్తున్నారు?**

ఎక్కడైనా, ఎవరికైనా తెలుగు నేర్పించడానికి మాకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటుంది. అవే పుస్తకాలు, అవే పద్ధతులు ఉంటాయి. కాబట్టి నేర్చుకోవడం సులభమవుతుంది. పిల్లలు, తల్లిదండ్రులు అడిగితే ప్రపంచంలో ఎక్కడివారికైనా తెలుగు నేర్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుతం మన బడి విద్యార్థులు 12,500 మంది ఉన్నారనుకుంటే.. వచ్చే ఏడాదికి 18 వేల మంది దాకా ఉండేలా చేసేందుకు చర్యలు ప్రయత్నం చేస్తున్నాం. రెండు మూడేళ్లలో ఆ సంఖ్య 25 వేలు కూడా దాటవచ్చు.

■ **మీ సేవలకు ప్రభుత్వం నుంచి ఏమైనా సహకారం ఉందా?**

ఎవరో ఏదో చేస్తారనే పద్ధతిలో కాకుండా మనం చేయగలిగింది చేద్దామన్నదే ఉద్దేశం. భాషా సేవయే భావితరాల సేవ అన్నది మా నినాదం. దీని ప్రభావం కొన్ని తరాలు ఉంటుందని అందరూ అంటున్నారు. 17 ఏళ్ల క్రితం ఇక్కడ నేర్చుకున్నవారు.. వారి ఉద్యోగాల్లో స్థిరపడినవారు తిరిగి వచ్చి ఉపాధ్యాయులుగా, గురువులుగా, సమన్వయకర్తలుగా పనిచేస్తున్నారు. భాషా సైన్యం చేస్తున్న పోరాటం ఇది. మన భాషను మన పిల్లలకు నేర్పించాలి. రెండు తరాల మధ్య అంతరం రాకుండా పోగొట్టాలన్నదే ఉద్దేశం. మన భాషకు పిల్లలను దూరం చేయకూడదు. ఈ సంపదను, మాధుర్యాన్ని, తీయదనాన్ని నేర్పాలి.

■ **మీవైపు నుంచి ఇతర సేవలేవైనా కొనసాగుతున్నాయా?**

చాలా ఉన్నాయి. ప్రత్యేకించి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశాం. భారతదేశం బయట ఇలాంటి విశ్వవిద్యాలయం ఇదే ప్రథమం. సిలికానాంధ్రగా ఉన్నదానిని కొద్ది నెలల క్రితం ఆర్య విశ్వవిద్యాలయంగా మార్చాం. కూచిపూడి, భరతనాట్యం, సంస్కృతంలో, తెలుగు, హిందుస్థాన్ సంగీతం, కర్ణాటక సంగీతంలో పట్టాలు కూడా ఇస్తున్నాం. అమెరికాలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు.. స్టాన్‌ఫోర్డ్, హార్వర్డ్‌లాగే అన్ని హక్కులు, అధికారాలు దీనికి ఉన్నాయి. భారతీయులతో ప్రారంభించిన మొట్టమొదటి విశ్వవిద్యాలయం. అక్రెడిటేషన్ కూడా సంపాదించుకున్న మొదటి విశ్వవిద్యాలయం. దీనికి ప్రస్తుతం నేను సీఈవోను. మనబడితోపాటు దీనిని నడిపిస్తున్నాం.

■ **మీరు చేస్తున్న ఇతర సామాజిక సేవా కార్యక్రమాలేంటి?**

రోటరీ క్లబ్‌లో అసిస్టెంట్ గవర్నర్ స్థాయి దాకా వెళ్లాను. రోటరీ క్లబ్ ఆఫ్ సిలికానాంధ్రలోనూ ఏడాది అధ్యక్షుడిగా, అసిస్టెంట్ గవర్నర్‌గా రెండేళ్లు పనిచేశాను. ప్రస్తుతం దృష్టంతా మనబడిపై, విశ్వవిద్యాలయంపై మాత్రమే ఉంది. ఉద్యోగాలన్నీ 2016లోనే పక్కకు పెట్టి పూర్తిగా ఇవే పనులు చేస్తున్నా.

■ **సొంతగడ్డపై మీరు చేస్తున్న సేవాకార్యక్రమాలు?**

కృష్ణా జిల్లా కూచిపూడి గ్రామంలో సంజీవని పేరుతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కట్టాం. 2015 నుంచి 2018 వరకు సిలికానాంధ్ర ఆధ్వర్యంలో దత్తత తీసుకొని ప్రగతి సాధించాం. 200 పడకలతో ఆస్పత్రి కట్టి ఉచిత వైద్యం అందించాం. ఆ ఆస్పత్రి కొవిడ్ సమయంలో ఎంతో మంది ప్రాణాలు కాపాడింది. వడమాలపేట గ్రామంలో కృష్ణుడి గుడి కట్టించాం. పొరుగు గ్రామంలో శివాలయానికి ఆర్థిక సాయం చేశాం. ఊరికి వెళ్లినప్పుడు స్కూళ్లు, కాలేజీలకు వెళ్లి పిల్లలకు మోటివేషన్ క్లాసులు చెబుతుంటాను. కాలేజీలో ప్రసంగాలు, స్కూళ్లలో పిల్లలతో మాట్లాడటం వంటివి చేస్తుంటాను. అంతర్జాతీయ కూచిపూడి నాట్యసమ్మేళనాలు మూడుసార్లు నిర్వహించాం. ఒకసారి అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 2009లో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో లక్ష గళార్చన చేశాం. అంతర్జాతీయ మంగళవాద్య సమ్మేళనాలు చేశాం. ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాల సహకారం కూడా ఉంటుంది.

■ **ఇంకా ఎంతదూరం వెళ్లానేది మీ లక్ష్యం?**

అందరికీ తెలుగు రావాలనేదే నా లక్ష్యం. ప్రభుత్వాల మీద ఆధారపడి వారు చెబితేనే మనం చదువుకోవాలనుకుని అనుకోకుండా.. మనకు ఏది నచ్చింది, మనకు ఏది ముఖ్యమనేది ఎంచుకుంటూ మరికొంత మందికి తెలుగు నేర్పించాలనేదే లక్ష్యం.




## ... నా కుటుంబం ...

నా భార్య పేరు శిరీష. నాతోపాటే మన బడిలో పనిచేస్తుంది. ఇద్దరు అమ్మాయిలు. పెద్దమ్మాయి ప్రణవి మనబడిలో మొదటి బ్యాచ్‌లో తెలుగు నేర్చుకుంది. ప్రస్తుతం పిడియాట్రీషియన్‌గా పనిచేస్తోంది. రెండో అమ్మాయి జాహ్నవి యూనివర్సిటీ అట్లాంటాలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసింది.  లా స్కూల్లో చేరబోతోంది. ఇద్దరు అమ్మాయిలూ కూచిపూడి నాట్యం చేస్తారు. కర్ణాటక సంగీతం నేర్చుకున్నారు. తెలుగు చదువుతారు, మాట్లాడతారు, రాస్తారు. హిందీ కూడా మాట్లాడతారు, చదువుతారు, రాస్తారు. ఇద్దరూ తమ తమ రంగాల్లో ముందున్నారు. మనబడి కార్యక్రమాలన్నింటిలోనూ వారు పాలుపంచుకుంటుంటారు. ఇక్కడ చదువుకున్న కొందరు పిల్లల్లాగే వీరు కూడా భవిష్యత్తులో మనబడిని ముందుకు నడిపిస్తారు. తరువాతి తరంలో నడిపించాల్సిన వారు వీరే కదా!

సిలికానాంధ్ర మనబడి
భాషా సేవయే భావితరాల సేవ




CONGRATULATIONS
DOLLARS DIVAKAR
Anna
TEAM DOLLARS
దాతృత్వకార్యక్రమాలతో ఆపన్నులకు అండగా నిలుస్తూ
డాలర్స్ గ్రూప్ ద్వారా ఇంటర్న్ షిప్‌లు
ఫెలోషిప్‌లతో ప్రతిభకు చేయూతనందిస్తూ
ప్రజా సంక్షేమం కోసం నిత్యం పాటుపడుతున్న
డాలర్స్ దివాకర్ రెడ్డి
తుడా ఛైర్మన్‌గా ఎంపికైన శుభవేళ
అభినందనల మందార మాల
డాలర్స్ యూత్


NRT
AP Non Resident Telugu Society
పదవులతో వెలిగేవారు సామాన్యులు..
తామందుకున్న పదవులకే వన్నె తెచ్చేవారు అసామాన్యులు..
అలాంటి అసామాన్యుడు.. అనన్య సామాన్యుడు..
శ్రీ రవి వేమూరు గారు ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు వ్యవహారాలు,
సేవలు, పెట్టుబడుల సలహాదారు మరియు ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా
ఎంపికైనందుకు హార్దిక శుభాభినందనలు
HOTEL
Daspalla
Hospitality by Passion
శరత్ బాబు జాస్తి
మేనేజింగ్ డైరెక్టర్, దసపల్లా హోటల్,
హైదరాబాద్

# కన్నుల పండువగా పసుపు పండుగ..







లక్షలాది కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణుల ఆనంద సంబరాల హేలతో కడపలో టీడీపీ నిర్వహించిన మహానాడు సూపర్ డూపర్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది! ఏడ్చేవాళ్లు ఏడుస్తుండగానే.. వారి కళ్లు మరింత కుట్టేలా.. అంగరంగ వైభోగంగా, అత్యంత ఘనంగా జరిగింది!! ఒక్కమాటలో చెప్పాలంటే.. వైఎస్ కుటుంబం తమ అడ్డాగా భావించే కడప గడపలో పసుపు పండుగ కన్నుల పండువగా జరిగింది!! కడప జిల్లా సీకే దిన్నె మండలం పబ్బాపురంలో మూడురోజులపాటు జరిగిన ఈ వేడుకకు.. లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు, అభిమానులను చూసి టీడీపీ నేతలు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఇక పార్టీపరంగా చూసుకుంటే.. రాష్ట్రం నలుమూలల నుంచీ టీడీపీ కార్యకర్తలు, నాయకులు వేల సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు 23 వేల మంది పార్టీ ప్రతినిధులకు ఆహ్వానాలు పంపారు. 125 ఎకరాల్లో సువిశాల ప్రాంగణాన్ని నిర్మించారు. లక్షలాదిగా తరలివచ్చే అభిమానులకు ఎక్కడికక్కడే భోజన వసతి కల్పించారు. ఈ వేడుకలో.. పార్టీ (జాతీయ) అధ్యక్షుడిగా చంద్రబాబును 12వ సారి ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆయన 30 ఏళ్లు పూర్తి చేసుకోవడం విశేషం. 1995లో తొలిసారి పార్టీ పగ్గాలు చేపట్టిన ఆయన.. అప్పటి నుంచీ కొనసాగుతున్నారు. కాగా.. మహానాడులో మొదట్నుంచీ చివరిదాకా యువనేత లోకేష్ ప్రాధాన్యం స్పష్టంగా వ్యక్తమైంది. 'నా తెలుగు కుటుంబం' పేరుతో ఆయన రూపొందించి,





## చంద్రబాబుకు యువగళం పుస్తకం..

జగన దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా తాను చేపట్టిన యువగళం పాదయాత్ర విశేషాలతో రూపొందించిన పుస్తకాన్ని లోకేష్ మహానాడులో తన తండ్రి చంద్రబాబుకు అందించారు. యాత్రలో ఎదురైన అనుభవాలు, పాదయాత్రను అడ్డగించిన వైసీపీ ప్రభుత్వం అడుగడుగునా సృష్టించిన అడ్డంకులు ఆనాటి అరాచక పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, కన్నీటి గాథలను పుస్తకంలో సచిత్రంగా కళ్లకు గట్టినట్లు చూపారు. చంద్రబాబు ఆ పుస్తకాన్ని ఆసక్తిగా తిలకించి లోకేష్‌ను అభినందించారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల్లో చైతన్యం నింపారని, నాటి అనుభవం పుస్తకాల రూపంలోకి తీసుకురావడం బాగుందని ప్రశంసించారు. ఈ సందర్భంగా లోకేష్.. చంద్రబాబుకు పాదాభివందనం చేశారు. ఇక.. రాష్ట్రంలో రెడ్‌బుక్ పేరు చెప్పగానే విపక్ష నేతలకు గుండెపోట్లు, అనారోగ్యాలు వస్తున్నాయని లోకేష్ ఎద్దేవా చేవారు. రెడ్‌బుక్ అంటే అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయడమేనన్నారు. ఎవరైతే చట్టాలను ఉల్లంఘించి ప్రజలను, టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టారో వారిని చట్టప్రకారం శిక్షిస్తామని చెప్పామని.. ఇప్పుడు రెడ్‌బుక్ అదే చేస్తోందని చెప్పారు. 'వాళ్లు చేసిన తప్పులను ఒక పద్ధతి ప్రకారం రుజువుచేయాలి. దానికి సమయం పట్టొచ్చు. కానీ శిక్షయితే తప్పదు. రెడ్‌బుక్ నుంచి ఎవరూ తప్పించుకోలేరు. దాని పని అది చేసుకుంటూ పోతుంది. ఇప్పుడు మనం డెవలెప్‌మెంట్ బుక్‌పై దృష్టి పెట్టాలి..' అని పిలుపిచ్చారు. తల్లిని, చెల్లిని మెడపట్టి బయటకు గెంటిందెవరు? సొంత బాబాయిని గొడ్డలిపోటుతో లేపేసిందెవరు? జే-బ్రాండ్‌తో పేదల రక్తం తాగిందెవరు? బల్లకింద రెడ్ బటన్ నొక్కి ప్రజలను బాదింది ఎవరు? అంటూ జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఏర్పడిందని లోకేష్ తేల్చిచెప్పారు.





# బంతిపూల వనంలా మారిపోయిన మహానాడు ప్రాంగణం



ప్రతిపాదించిన ఆరు శాసనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందుకే చంద్రబాబు తన ప్రసంగాల్లో ఈ ఆరు ప్రతిపాదనల గురించి పలుమార్లు ప్రస్తావించారు. ఆ ఆరు శాసనాల్లో భాగంగా మహానాడులో మొత్తం 23 తీర్మానాలు చేశారు. వాటిలో తెలంగాణకు సంబంధించినవి ఐదు తీర్మానాలుండగా.. ఉమ్మడి తీర్మానాలు నాలుగున్నాయి. అలాగే.. ఈసారి మహానాడు వేదికపై మాట్లాడే అవకాశం కార్యకర్తలకు కూడా లభించింది. ఇక.. ఎప్పటిలాగానే ఈసారి కూడా చంద్రబాబు, లోకేష్ ప్రసంగాలకు భారీ స్పందన వచ్చింది. జై చంద్రబాబు, జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్, లోకేష్ లోకేష్ అంటూ గ్యాలరీలోని కేడర్ ఈలలు, కేకలు వేస్తూ జోష్ నింపారు. మహానాడు బహిరంగ సభకు తరలివచ్చిన టీడీపీ అభిమానులు, ప్రజలు, కార్యకర్తలతో గురువారం కడప నగరం జనసంద్రంగా మారింది. చివరి రోజు నిర్వహించిన సభకు దాదాపు 4 లక్షల మంది హాజరు కాగా.. అక్కడకు చేరుకోలేక వెనుతిరిగిన వారు మరో 2 లక్షల మంది ఉంటారని పార్టీ నాయకుల అంచనా. జనం సునామీలా పోటెత్తడంతో చంద్రబాబు ఉబ్బితబ్బిబ్బయ్యారు. అలాగని ఆయన తన మూలాలను మరువలేదు. తెలుగు దేశం పార్టీకి తాను ధర్మకర్తను మాత్రమేనని సవినయంగా ప్రకటించారు. ఎన్టీఆర్ ఇచ్చిన వారసత్వాన్ని కాపాడుకుంటూ.. మళ్లీ భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 'పార్టీ చిరస్థాయిగా ఉండాలి. తెలుగు కుటుంబం నంబర్ 1 కావాలి. అది జరగాలంటే లోకేష్ ప్రతిపాదించిన ఆరు శాసనాల్లో కార్యకర్తే అధినేత అనేది చాలా కీలకాంశం' అని చెప్పారు. 2047 నాటికి తెలుగుజాతిని ప్రపంచంలోనే నంబర్ వన్ చేయాలన్నదే సంకల్పమని, దీని కోసం రాబోయే 40 ఏళ్లకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నామని తెలిపారు. ఒకవైపు అభివృద్ధిని పరుగులు తీయిస్తూనే.. మరోవైపు ఆర్థిక, రాజకీయ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపుతానని హెచ్చరించారు. "నేరస్థులూ ఖబడ్దార్.. ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరిని పొట్టన పెట్టుకున్నారు. పల్నాడు, సంతనూతలపాడు హత్యల నేపథ్యంలో నాకు అనుమానం వచ్చింది. ఇప్పుడు నేను ఎవరినీ నమ్మలేకపోతున్నా. ప్రతి ఒక్క విషయంపై సందేహం పెట్టుకుని ఆలోచిస్తున్నాను. కొందరు మన దగ్గర ఉండి ప్రత్యర్థులకు కోవర్టులుగా పనిచేస్తూ వారి ప్రోత్సాహంతో హత్యారాజకీయాలు చేస్తున్నారు. మన వేలితో మన కన్నే పొడుస్తున్నారు. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. వలస పక్షులు వస్తాయ్.. పోతాయ్. నిజమైన కార్యకర్త నిలిచి ఉంటాడు. మన కార్యకర్తలు కూడా తప్పుడు పనులు చేస్తే ఉపేక్షించను" అని చంద్రబాబు తేల్చిచెప్పారు. కాగా.. లోకేష్‌ను పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుణ్ని చేయాలన్న డిమాండ్లు శ్రేణుల నుంచి పెద్ద ఎత్తున వెల్లువెత్తాయి.
















ASBL
BROADWAY
RIGHT IN THE EPICENTRE OF HYDERABAD'S GROWTH
IN THE HEART OF FINANCIAL DISTRICT
KONDAPUR
OLD MUMBAI HIGHWAY
ISB
TNGOs COLONY
HITEC CITY MAIN ROAD
AIG Hospital
FINANCIAL DISTRICT
ISB ROAD
Lakeside
Microsoft
Wipro
O CITY ROAD
ICICI Bank
Amazon Campus
Star Hospitals
Apple
Oakridge International School
Google Campus
Shriram Universal School
ASBL BROADWAY
ASBL LOFT
ASBL Spectra
OUTER RING ROAD
NEOPOLIS
ASBL Spire
KOKAPET
NARSINGI
The perfect destination for your ideal lifestyle.
20+ IT Parks
8+ International Schools
10+ Entertainment Zones
Not investing here, Is the real risk!
Property Prices in Financial District, Hyderabad
Source: 99 Acres
FINANCIAL DISTRICTS AVG
₹ 11,250 Sq.ft
ASBL BROADWAY
₹ 8,999 Sq.ft
Per Sq. Ft
2025
Year
PRE EMI OFFER
Make your home-buying process even smoother with our Pre-EMI Offer, Where we will reimburse your monthly home loan interest.
EXCLUSIVE 3 BHKs
STARTING FROM ₹2.5 CR
092 895 89630
asbl.in/broadway
2025 ASBL BROADWAY. ALL RIGHTS RESERVED.


ASBL
BROADWAY
NEWLY LAUNCHED
IN THE HEART OF
FINANCIAL DISTRICT
EXCLUSIVE
3 BHKs
STARTING FROM
₹2.5 CR
G+50
1,07,000+ SFT
2035-2650 SFT
092 895 89630
asbl.in/broadway
2025 ASBL BROADWAY. ALL RIGHTS RESERVED.
WITH
PRE EMI
OFFER

# మద్యం ముడుపులన్నీ వైసీపీ ఖాతాకే!!

## వైసీపీ అభ్యర్థులకు కోట్లు తరలింపు
## హైదరాబాద్ నుంచి తెచ్చుకున్న నేతలు
## అప్పట్లో ఈసీకి పట్టుబడిన రూ.8 కోట్లూ
## ఒంగోలు లోక్‌సభ అభ్యర్థి చెవిరెడ్డివే
## మాజీ గన్‌మెన్ ద్వారా గుట్టు రట్టు ● వారిని కొట్టిచెప్పించారని గగ్గోలు
## 3.5 కోట్లు తెచ్చుకున్న బాపట్ల ఎంపీ అభ్యర్థి సురేశ్!!



మద్యం కుంభకోణం కేసు ఊహించిన మలుపే తిరిగింది. తీసుకున్న ముడుపులన్నీ వైసీపీ పెద్దల ఖాతాకే వెళ్లినట్లు తేలింది. ఆ సొమ్మును ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఉపయోగించినట్లు బయటపడింది. హైదరాబాద్ నుంచి రూ.కోట్లకొద్దీ నిధులను తరలించిన గుట్టును ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) రట్టుచేసింది. ఒంగోలు లోక్‌సభ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గన్‌మన్.. బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేశ్ డ్రైవర్.. ఈ సొమ్మును తీసుకొచ్చినట్లు తేల్చింది. ఆ ఇద్దరికీ డబ్బులు అందించిన వ్యక్తి లిక్కర్ స్కాం ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి డ్రైవర్ కావడం విశేషం. ఈ ముగ్గురినీ సిట్ అధికారులు కూర్చోబెట్టి ప్రశ్నించడంతో వారు నిజాలు కక్కారు. తనను డబ్బు వాహనానికి రక్షణగా మాత్రమే పంపించారని.. అందులో ఎంత డబ్బుందో తనకు తెలీదని చెవిరెడ్డి గన్‌మన్ చెప్పగా.. రూ.3.5 కోట్లు తీసుకొచ్చానని నందిగం డ్రైవర్ వెల్లడించినట్లు సిట్ వర్గాలు తెలిపాయి. ఈ ఇద్దరికీ డబ్బులు సూర్యాపేటలో అందజేసినట్లు రాజ్ కసిరెడ్డి డ్రైవర్ చెప్పాడు. మద్య నిషేధ హామీతో అధికారంలోకి వచ్చిన జగన్ జమానాలో జరిగిన మద్యం స్కాం.. దేశంలోనే అతి పెద్ద కుంభకోణం. సిట్ విచారణలో రోజుకో సంచలన విషయం బయటకు వస్తోంది. సిట్ అధికారులు ఇటీవల శ్రీకాకుళం జిల్లాకు చెందిన గిరి అనే ఏఆర్ కానిస్టేబుల్‌ను పిలిపించి విచారించారు. ఇతడు చెవిరెడ్డికి గన్‌మన్‌గా పనిచేశాడు. ఒంగోలు ఎంపీ స్థానానికి టీడీపీ నుంచి ఆర్థికంగా బలమైన మాగుంట శ్రీనివాసులరెడ్డి అభ్యర్థిగా ఉండడంతో ఆయన్ను ఢీ కొట్టేందుకు హైదరాబాద్ నుంచి భారీగా డబ్బులు తెప్పించినట్లు తెలిసింది. చెవిరెడ్డి గన్‌మన్ కారులో వెళ్లి డబ్బు తీసుకొచ్చినట్లు సిట్ గుర్తించింది. ఎన్నికల సమయంలో ఏఆర్ కానిస్టేబుల్ వాహనంలో ఉంటే పోలీసులు ఆపరనే ఉద్దేశంతో గిరిని అందులో కూర్చోబెట్టారు. అయినా ఎన్నికల కమిషన్ అప్పట్లో రూ.8 కోట్లకుపైగా పట్టుకుంది. ఆ సొమ్ము సంతనూతలపాడు, మార్కాపురం మధ్యలో ఒక ప్రాంతానికి వెళ్తున్నట్లు తేలింది. అయితే ఎన్నికల కోడ్ ముగిసేలోపే అవి ఒక వ్యాపార సంస్థకు చెందినవంటూ వెనక్కి తీసేసుకున్నారు. మరోవైపు.. ఆ డబ్బులు ఎవరిచ్చారు.. ఎక్కడి నుంచి తీసుకొచ్చారు.. ఎన్నిసార్లు హైదరాబాద్ నుంచి తెచ్చారు.. డబ్బులకు రక్షణగా ఎన్నిసార్లు వెళ్లావ్.. అంటూ గిరిని సిట్ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. అప్పట్లో ఈసీ పట్టుకున్న ఎనిమిది కోట్ల రూపాయలతో పాటు పలుమార్లు డబ్బులు తీసుకొచ్చినట్లు చెప్పిన గన్‌మెన్ అందులో ఎంత మొత్తం ఉండేదో ఎప్పుడూ తనకు తెలిసేది కాదని చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో రాజ్ కసిరెడ్డి డ్రైవర్ శ్రీకాంత్, సహాయకుడు రజనీకాంత్‌ను సిట్ పిలిచి విచారించింది. తాము తరచూ హైదరాబాద్ నుంచి సూర్యాపేట వరకూ కార్లో డబ్బుల సంచులు, అట్ట పెట్టెలు తీసుకొచ్చి.. ఏపీ నుంచి వచ్చే వారికి అందజేసి వెనక్కి వెళ్లిపోయినట్లు వారు చెప్పారు. ఆ మొత్తం లిక్కర్ వ్యాపారులు ఇచ్చిన కమీషన్‌గా సిట్ నిర్ధారణకు వచ్చింది.

### సిట్ ఉచ్చులో చెవిరెడ్డి

మద్యం ముడుపుల వ్యవహారం తన దాకా రావడం, తన గన్‌మన్ నిజాలు చెప్పారని తెలియడంతో చెవిరెడ్డి అప్రమత్తమయ్యారు. బెంగళూరు నుంచి దేశం దాటేయాలని ప్లాన్ చేశారు. అయితే సిట్ ఇప్పటికే లుకవుట్ నోటీసులు జారీచేయడంతో బెంగళూరు ఎయిర్‌పోర్టులో ఇమిగ్రేషన్ అధికారులు ఆయన్ను అడ్డుకుని ఏపీ పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో సిట్ సిబ్బంది బెంగళూరు వెళ్లి ఆయన్ను అదుపులోకి తీసుకుని విజయవాడ తీసుకొచ్చారు. చెవిరెడ్డి అరెస్టు సమాచారాన్ని కప్పపుచ్చడానికి ఆయన మరో గన్‌మన్ మదన్‌రెడ్డిని వైసీపీ నాయకత్వం తెరపైకి తెచ్చింది. మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి పేరు చెప్పాలంటూ సిట్ అధికారులు తనను తీవ్రంగా కొట్టారంటూ డీజీపీకి అతడితో లేఖ రాయించింది. ఈ ఆరోపణను సిట్ తోసిపుచ్చింది. మదన్‌రెడ్డి విచారణకు సహకరించలేదని.. ప్రశ్నలు అడుగుతుంటే.. చెవిరెడ్డి పేరు చెప్పాలని తనను బెదిరించారని రాసిపెట్టి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడని ఓ ప్రకటనలో తెలిపింది.

### కసిరెడ్డే కుట్రదారు

రూ.3200 కోట్ల దోపిడీలో నాటి జగన్ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా పనిచేసిన కసిరెడ్డి రాజశేఖర రెడ్డిదే కీలక పాత్ర. ప్రభుత్వానికి ఆదాయాన్ని తీసుకొచ్చే మద్యం పాలసీని మార్చేశారు. ప్రముఖ బ్రాండ్లు మార్కెట్ నుంచి కనుమరుగయ్యేలా, తమకు నచ్చిన బ్రాండ్లు మాత్రమే అమ్ముడయ్యేలా కుట్ర చేశారు. ఇందులో... మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ప్రత్యేక అధికారి సత్యప్రసాద్, సజ్జల శ్రీధర్‌రెడ్డి, ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ కూడా భాగస్వాములు. ముడుపుల ఆధారంగా మద్యం కంపెనీల సరఫరా, అమ్మకాలను శాసించారు. 2014-19లో అమలైన మద్యం పాలసీ పారదర్శకంగా ఉంది. దీని వల్ల ఆదాయం పెరిగింది. సరఫరాలో లోపాలు లేవు. మద్యం ఉత్పత్తి బ్రాండ్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నెలకొంది. కానీ... కొత్త మద్యం పాలసీవల్ల ప్రముఖ బ్రాండ్లు ఏపీ మార్కెట్ నుంచి కనుమరుగయ్యాయి. ముడుపులిచ్చేందుకు అవి అంగీకరించకపోవడంతో సరఫరాకు ఆర్డర్లు ఇవ్వలేదు. కొన్నింటికి అవకాశం ఇచ్చినా సరుకు డిపోల్లోనే మురిగిపోయేలా చేశారు. వినియోగదారులు మంచి బ్రాండును ఎంచుకునే అవకాశం లేకుండా చేసి తమకు ముడుపులు ఇచ్చే బ్రాండ్లు మాత్రమే ఉండేలా కుట్ర చేశారు. రాజ్ కసిరెడ్డి ఎస్పీవై ఆగ్రో (డిస్టిలరీ)ను బెదిరించి దాన్ని తన నియంత్రణలోకి తీసుకున్నారు. చివరకు ఆ కంపెనీ బ్యాంకు ఖాతాలను కూడా ముడుపుల పంపిణీకి వాడుకున్నారు. దాని ఖాతాల ద్వారా షెల్ కంపెనీలకు ముడుపుల సొమ్ము బదిలీ చేశాడు. అదాన్ డిస్టిలరీస్‌ను తీసుకురావడంలో కసిరెడ్డిదే కీలక పాత్ర. మద్యం ఉత్పత్తి కంపెనీల నుంచి తన మనుషుల ద్వారా వసూలు చేసిన ముడుపులను మిథున్‌రెడ్డికి కొంత కాలం పంపించారు. ఆ తర్వాత ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీకి చేరవేశారు. 2022లో రాష్ట్రవ్యాప్తంగా మద్యం కల్తీ కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వం అమ్మిన మద్యం తాగి అనేక మంది అనారోగ్యానికి గురయ్యారు. కొందరు మరణించారు. బాధితులు తాగిన మద్యాన్ని పరీక్షించగా అందులో మిథైల్ ఆల్కహాల్, ఇథైల్ అల్కహాల్ నమూనాలు బయటపడ్డాయి. ఈ లిక్కర్ సిండికేట్ వల్లే ఈ దారుణాలు జరిగినట్లు ఆధారాలు నిరూపిస్తున్నాయి.

### ముడుపుల ప్రవాహం ఇలా...

సిట్ నివేదిక ప్రకారం... ప్రతి నెలా ఐదో తేదీన 'కమీషన్ల' లెక్కలు తేల్చేవారు. ఏ కంపెనీకి ఎంత ఆర్డర్ వెళ్లింది? వాటి నుంచి ఎంత కమీషన్ రావాలో వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్‌తో కలిసి కసిరెడ్డి లెక్కలు వేసేవారు. అదే రోజున లిక్కర్ కంపెనీలకు ఫోన్ చేసి ఓ అడ్రస్ చెప్పి.. అక్కడ నగదు ఇవ్వాలంటూ లొకేషన్ షేర్ చేసేవారు. నగదు రూపంలో కమీషన్లు ఇవ్వలేని కంపెనీలకు.. వేర్వేరు మార్గాలను కూడా చూపించారు. బంగారం, షేర్ మార్కెట్ ఖాతాల్లో ముడుపుల సొమ్ము జమ చేయించారు. ఆ సొమ్మును వైట్‌రూపంలో కసిరెడ్డి తిరిగి తీసుకున్నారు. ముడుపుల సొమ్మును కొన్ని కంపెనీలు కసిరెడ్డి సూచించిన రియల్ ఎస్టేట్ కంపెనీలు, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టాయి. మరికొన్ని... తెలివిగా తమ రంగంలోని లిక్కర్ కంపెనీల్లోనే పెట్టాయి. అవన్నీ తిరిగి కసిరెడ్డికి నగదు రూపంలో తిరిగి వచ్చేవి. వందల కోట్ల ముడుపులను షెల్‌కంపెనీలకు.. హవాలా మార్గంలో దేశ, విదేశాలకు దారి మళ్లించారు. ముడుపుల చెల్లింపులకు ముడి సరుకు సరఫరా చేసే సంస్థలనూ వాడుకున్నారు. ఉదాహరణకు... సీసాలు, కార్టన్ బాక్సుల వంటి సరఫరా సంస్థలకు లెక్కప్రకారం కోటి రూపాయలు చెల్లించాలనుకుంటే, 15 కోట్లు ఇచ్చేవారు. కోటి ఆ కంపెనీకి, మిగిలిన 14 కోట్లు దొడ్డిదారిన కసిరెడ్డి టీమ్‌కు చేరేవి. ముడుపుల సొమ్మును వ్యాపార ప్రమోషన్ల పేరిట దొంగ ఖాతాలకు దారి మళ్లించేలా కసిరెడ్డి ప్లాన్ చేయించారు. తమ బ్రాండ్ ప్రమోషన్ కోసం... మరో ప్రచార కంపెనీకి డబ్బులు చెల్లించినట్లు చూపే వాళ్లు. ఇందుకోసం అనేక షెల్ కంపెనీలను, నకిలీ ఇన్‌వాయిస్‌లు పుట్టించారు. అదంతా చివరికి కసిరెడ్డి చేతికే వచ్చేది.

### ఈ రెండే కీలకం..

ఆంధ్ర లిక్కర్ స్కాంలో రెండు కీలకమైన అంశాలున్నాయి. మొదటిది.. మద్యం కంపెనీలకు ఇచ్చే సప్లయ్ ఆర్డర్. దీనినే కంప్యూటర్ ఆధారిత ఆటో జెనరేటెడ్ ఆర్డర్ ఫర్ సప్లయ్ (ఓఎఫ్ఎస్) అంటారు. ఇది 2014-19 మధ్య విజయవంతంగా అమలైంది. జగన్ ప్రభుత్వం వచ్చాక కూడా తొలుత కొద్దినెలలు అమలు చేశారు. కానీ లిక్కర్ ఆదాయంపై కన్నేసిన వైసీపీ పెద్దలు ఈ పద్ధతి





తీసేయాలని.. కేవలం మనుషులు నిర్ణయించే ఆర్డర్ సప్లయ్ విధానం అమలు చేయాలని బేవరేజెస్ కార్పొరేషన్‌కు ఆదేశాలిచ్చారు. ఇది ఎవరుపడితే వాళ్లు తీసుకునే నిర్ణయం కాదు. ప్రభుత్వ స్థాయిలో అంటే ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలు ఇస్తేనే అమలు చేయాల్సిన విధానపరమైన నిర్ణయం. కానీ రాజ్ కసిరెడ్డి చెప్పారని కార్పొరేషన్ ఈ నిర్ణయాన్ని అమలు చేసింది. మరి ఈ నిర్ణయాన్ని కార్పొరేషన్ ద్వారా అమలు చేయించాలని ఆయనకు ఎవరు చెప్పారు? లిక్కర్ స్కాంకు బీజం పడింది ఈ విషయంలోనే. కంప్యూటర్ ఆధారిత విధానంలో పద్ధతి ప్రకారం లిక్కర్ కంపెనీలకు పంపిణీ ఆర్డర్ వెళ్లేది. వాటి విక్రయాలు, పురోగతిని పరిగణనలోకి తీసుకుని ఇండెంట్ ఇచ్చేవారు. కానీ మాన్యువల్ విధానంతో లిక్కర్ సిండికేట్ కిందకు వచ్చిన కొత్త బ్రాండ్లకే ఎక్కువ ఆర్డర్ ఇచ్చారు. దీని వల్ల రెప్యుటేషన్ ఉన్న పాపులర్ బ్రాండ్ల సరఫరాను తగ్గించేశారు. కసిరెడ్డి సిఫారసు చేసిన బ్రాండ్ల వ్యాపారం భారీగా జరిగింది. వాటినే ప్రభుత్వ మద్యం షాపుల ద్వారా విక్రయించారు. కాబట్టి



మాన్యువల్ విధానం అనేదే దోపిడీకి నాంది. మరి ఇలాంటి పాలసీని రాజ్‌కసిరెడ్డి అమలు చేయమనగానే ఎలా చేశారన్నది అతిపెద్ద ప్రశ్న. తెర వెనుక పెద్ద చెబితేనే అమలు చేశారన్నది సుస్పష్టం. ఆ శక్తి ఎవరో తేల్చే పనిలో సిట్ నిమగ్నమైంది. రెండోది... ప్రభుత్వ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు చేపట్టే విధానం తీసుకురావడం. నిజానికి ఇది సమష్టి నిర్ణయం కాదని అధికార వర్గాలు చెబుతున్నాయి. మద్యాన్ని ప్రైవేటు షాపుల ద్వారా అమ్మితేనే ప్రభుత్వానికి ఆదాయం ఉంటుంది. ప్రభుత్వ రిటైల్ దుకాణాల ద్వారా విక్రయాలు వద్దని నాడు నిపుణులు సైతం సూచించారు. కానీ నాటి ముఖ్యమంత్రి జగన్ వినలేదు. ప్రభుత్వమే వ్యాపారం చేయాలని ఆయన ప్రతిపాదించినట్లు తాజా విచారణలో తేలింది. లిక్కర్ పాలసీని ఎందుకు మార్చారు.. దీని వెనుక అసలేం జరిగిందో తెలుసుకోవడానికి సిట్ ప్రభుత్వ రిపోర్టులను పరిశీలిస్తుండగా ఈ విషయం వెలుగుచూసింది. పాలసీని మార్చడానికి ముందు జగన్ అధ్యక్షతన జరిగిన అధికారుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత పాలసీ మార్పు ఉత్తర్వులు ఇచ్చారని వెల్లడైంది. అయితే లిక్కర్ పాలసీ మార్పు అనేది మంత్రివర్గం తీసుకున్న నిర్ణయమని జగన్ చెప్పడానికి అవకాశం ఉంది. కానీ అది సాంకేతికమే. అంతకన్నా ముందు జరిగిన సమావేశంలో పాలసీని మార్చాలని జగన్ స్వయంగా అధికారులకు సిఫారసు చేసినట్లు గుర్తించారు. అయితే ఈ విషయంలో కీలకమైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని నిశిత పరిశీలన చేయాలని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇందులో నాటి ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఏం చేశారు? వారికి ప్రభుత్వ స్థాయిలో ఎలాంటి ఆదేశాలు వచ్చాయి? మౌఖికంగా వచ్చిన ఆదేశాలు ఏమిటో ఆరాతీస్తున్నారు.

# చిన్నా పెద్దా లేదు!





చిన్నదొర దురహంకారం

రేవంత్, చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు

కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరట

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో చావుదెబ్బ తిన్నా

మారని కేసీఆర్, కేటీఆర్ తీరు

అవినీతి కేసుల్లో విచారణకు పిలుస్తుండడంతో ఆక్రోశం

చింత చచ్చినా పులుపు చావలేదని అంటారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమారుడు, మాజీ మంత్రి కేటీఆర్ విషయంలో ఇది నిజమేనని అనిపిస్తోంది. తన స్థాయిని మరచి.. తండ్రిని మరపించేలా ప్రత్యర్థులపై బూతులతో విరుచుకుపడడం ఆయనకు బాగా అలవాటైంది. అధికారం, సీఎం పదవి దూరమయ్యాయన్న బాధ, ఆక్రోశం ఆయన ప్రతి మాటలోనూ వ్యక్తమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎదుర్కోవడం చేతగాక.. ఫార్ములా ఈ-రేస్ కేసు తన మెడకు, అటు కాళేశ్వరం ప్రాజెక్టు కేసు కేసీఆర్ మెడకు చుట్టుకోవడం.. చెల్లెలు కవిత తనపై తిరుగుబాటు చేయడం వంటి పరిణామాలతో ఆయన విచక్షణ, వివేకం మరచి ప్రవర్తిస్తున్నారు. అనవసరంగా, అన్యాయంగా ఇంకా చంద్రబాబుపై నోరుపారేసుకుని పబ్బం గడుపుకోవాలనుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటైన కమిషన్ తన తండ్రిని విచారణకు పిలవడం ఘోరమైన నేరంగా భావిస్తున్నారు. మహామహా నాయకులే కోర్టులో హాజరయ్యారు. కేసీఆర్ చట్టానికి అతీతుడా? కేటీఆర్ ఉన్నత విద్యావంతుడు. అమెరికాలో ప్రపంచబ్యాంకులో కూడా పనిచేశారు. యుక్తాయుక్త విచక్షణ జ్ఞానం ఆయనకు ఎక్కువని అనేవారు. తొమ్మిదిన్నరేళ్ల అధికారంతో బహుశా కళ్లుమూసుకుపోయినట్లు ఉన్నాయని టీడీపీ వర్గాలు ఆయనపై తాజాగా మండిపడుతున్నాయి. చంద్రబాబుపై విషం కక్కడం ద్వారా తెలంగాణ సెంటిమెంటును సజీవంగా ఉంచాలన్న కేసీఆర్ కుట్రలో భాగంగా వాచాలత ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. 2023 సెప్టెంబరులో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో జగన్ అరెస్టు చేయించినప్పుడు ఆంధ్రతో పాటు తెలంగాణలోనూ నిరసనలు వ్యక్తమయ్యాయి. హైదరాబాద్‌లో స్థిరపడిన ఆంధ్రులు, ఐటీ ఉద్యోగులు పెద్దఎత్తున ఆందోళనలు చేశారు. జగన్‌తో అంటకాగిన నాటి తెలంగాణ సీఎం కేసీఆర్.. వారిని అణచివేసేందుకు చేయని ప్రయత్నం లేదు. లాఠీచార్జీలకు కూడా ఉపక్రమించారు. పొరుగు రాష్ట్రంలో జరిగినవాటికి ఇక్కడ గొడవ చేస్తే ఊరుకునేది లేదని కేటీఆర్ హెచ్చరించడంపై అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. వారి తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని నిఘా వర్గాలు కూడా చెప్పడంతో తండ్రీకొడుకులు ఇక నోరెత్తలేదు. ఆ తర్వాత.. చేసిన పాపాలు బద్దలై తెలంగాణలో బీఆర్ఎస్ పరాజయం పాలైంది. కాంగ్రెస్ గెలిచి రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారు. అవేమీ అమలు కావడం లేదని.. ముఖ్యంగా రైతు భరోసా అమలు కావడం లేదని అసత్య ఆరోపణలు చేస్తూ కేటీఆర్ అండ్ కో కాలం గడుపుతున్నారు. రేవంతరెడ్డిపై అనుచిత విమర్శలు చేస్తున్నారు. 'ఆయన గురువునే కరకట్టకు తరిమేసిన కేసీఆర్‌ను ఆయనేమీ చేయలేరు. కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరు' అని తాజాగా వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మునిగిపోవడంపై విచారిస్తున్న కమిషన్ తన తండ్రిని ప్రశ్నించడాన్ని ఆయన తప్పుబట్టారు. 'గతంలో చిల్లర పనులు చేసి, బ్యాగులు మోసి జైల్లో పడిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులను కూడా జైల్లో పెట్టాలనే వికృత ఆలోచనతో ఉన్నారు. ఆయన ఓ చిల్లర ముఖ్యమంత్రి. ప్రభుత్వం నడపడం చేతగాని అసమర్థుడు. మంత్రులకు శాఖలు కేటాయించే అధికారం కూడా లేనోడు. ఢిల్లీ వెళ్లి మంత్రిత్వశాఖలు నిర్ణయించుకునే దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్‌కు క్యాబినెట్ అంటే అర్థం కాదు. అది ఎలా పని చేస్తుందో కూడా తెలియదు' అని ఎద్దేవాచేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాళేశ్వరం, ఫోన్‌ట్యాపింగ్, ఫార్ములా-ఈ రేసింగ్ విచారణల పేరిట రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

**ఏం చెప్పాలో తెలియక..**

కేసులు ఎదుర్కొంటున్నవారు ప్రత్యర్థులపై ఆరోపణలు చేయడం, తాము సుద్దపూసలం.. నిర్దోషులమని చెప్పుకోవడం మామూలే. అయితే ఆయా కేసుల్లో వాస్తవాలు వెలుగులోకి వస్తే మాత్రం వారి భాష మారుతోంది. ప్రత్యర్థులపై చౌకబారు విమర్శలకు కూడా దిగుతారు. కేటీఆర్ అయితే మరీ చిల్లరగా మాట్లాడుతున్నారు. ఫార్ములా ఈ కార్ రేసు ఒప్పందాల్లో అవకతవకలకు పాల్పడ్డారని.. అక్రమంగా చెల్లింపులు జరిపారని ఏసీబీ ఆయనపై కేసు నమోదుచేసింది. దర్యాప్తు కూడా తుది దశకు చేరుకుంది. అరెస్టు చేస్తారన్న భయం కేటీఆర్‌లో ఏర్పడింది. జూన్ 16న ఆయన్ను ఏసీబీ మరోసారి విచారణకు పిలిపించింది. మంత్రివర్గ ఆమోదం లేకుండా ఎలా చెల్లింపులు చేశారని సూటిగా అడిగింది. ఎన్నికల కోడ్ ఉండగా అధికారులకు మౌఖిక ఆదేశాలు ఎందుకు ఇచ్చారనీ ప్రశ్నించింది. 'బీఆర్ఎస్‌కు ఏస్‌నెక్స్ట్‌జెన సంస్థ రూ.49 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో ఎందుకిచ్చింది? నిధుల చెల్లింపుల్లో ఆర్బీఐ నిబంధనలు ఎందుకు ఉల్లంఘించారు' అని ప్రశ్నాస్త్రాలు సంధిస్తే కేటీఆర్ బదులివ్వలేదు. బయటికొచ్చి మాత్రం సీఎంపై దుమ్మెత్తిపోశారు. ఊచ్చా పనిచేసే నెలరోజులు జైల్లో ఉన్న రేవంత్‌కు ప్రతిపక్ష నేతలను కూడా కొన్నిరోజులు జైల్లో పెట్టాలని ఉందని.. అందుకే తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్‌ను, మాజీ మంత్రి హరీశను కాళేశ్వరం కమిషన్ విచారణకు రప్పించారని ఆరోపించారు. ఆయనలాగా ఊచ్చా పనిచేసి రూ.50 లక్షలతో పట్టుబడిన వారు తమ పార్టీలో ఎవరూ లేరన్నారు. నాలుగు గోడల మధ్య కాదు నాలుగు కోట్ల మంది ముందు ఫార్ములా-ఈ రేసు గురించి అసెంబ్లీలో చర్చిద్దామంటే రేవంత్‌రెడ్డి పారిపోయారని చెప్పారు. చిట్టినాయుడు (రేవంత్) రాసిచ్చిన పనికిమాలిన ప్రశ్నలనే ఏసీబీ అధికారులు పొద్దుట్నుంచీ అటుతిప్పి, ఇటుతిప్పి అడిగారని చెప్పారు. ఆయన ఒక లొట్టపీసు ముఖ్యమంత్రి అని, వాళ్లు తనపై పెడుతున్న కేసులన్నీ లొట్టపీసు కేసులేనని కొట్టిపారేశారు. మరి అంత ధైర్యం ఉంటే విచారణను ఎదుర్కోవాలి గానీ.. ఇంత చిల్లర భాష మాట్లాడడం ఉచితమా అనేది ప్రశ్న.

# మొదలే కాని ప్రాజెక్టుపై రచ్చ

బనకచర్లపై పోటాపోటీగా తెలంగాణ నేతల విమర్శలు
ఆ అనుసంధానం డీపీఆర్ ఇంకా తయారు కాలేదు
ఫీజిబులిటీ రిపోర్టు కేంద్ర జలసంఘం వద్ద
పర్యావరణ అనుమతులన్నీ వచ్చాకే
సమగ్ర నివేదికకు రూపకల్పన
ఎప్పుడో స్పష్టంచేసిన చంద్రబాబు
కాళేశ్వరం కమిషన్ దూకుడుతో
కేసీఆర్, బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన
దాని నుంచి జనం దృష్టి మళ్లించడానికే
పోలవరం-బనకచర్లపై ఆరోపణలు
సముద్రంలోకి వెళ్లే వరద జలాలను
మళ్లిస్తే నష్టమేంటో!



విభజిత నవ్యాంధ్రపై తెలంగాణ నేతలు.. ముఖ్యంగా కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ నాయకులు మళ్లీ విషం కక్కుతున్నారు. సీఎం చంద్రబాబును తెలంగాణ ద్రోహిగా చిత్రిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. సముద్రం పాలవుతున్న గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకుని కరువుపీడిత రాయలసీమకు తరలించాలని ఆయన కంకణం కట్టుకుంటే.. తెలంగాణకు ఏదో అన్యాయం జరిగిపోతోందని గగ్గోలు పెడుతున్నారు. ఇది ఉద్యమ రూపం దాలుస్తుందన్న భయంతో అక్కడి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తోంది. ఎలాంటి అనుమతులూ ఇవ్వకూడదని కేంద్ర జలశక్తి శాఖకు ఆ రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. వాస్తవానికి ఆ ప్రాజెక్టు ఇంకా శైశవ దశలోనే ఉంది. డీపీఆర్ తయారు కాలేదు. ఇంకా ప్రతిపాదనల దశే దాటలేదు. గోదావరి నదికి వరద వచ్చిన సమయంలో రోజుకు 2 టీఎంసీల చొప్పున వంద రోజులపాటు 200 టీఎంసీలను ప్రకాశం బ్యారేజీకి.. అక్కడి నుంచి కట్టబోయే బొల్లాపల్లి రిజర్వాయరుకు.. అక్కడి నుంచి నల్లమల గుండా బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌లోకి ఎత్తిపోసి రాయలసీమను సస్యశ్యామలం చేయాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు. దీని సాధ్యాసాధ్యాల నివేదికను మే నెలలో కేంద్ర జలసంఘానికి పంపించారు. జలసంఘం దానిని పరిశీలించి.. సాధ్యాసాధ్యాలను బేరీజు వేశాక తలూపితేనే రాష్ట్రప్రభుత్వం ముందడుగు వేస్తుంది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారుచేసి.. అనుమతుల కోసం కేంద్ర జలశక్తి శాఖ వద్దకు వెళ్తుంది. సహజంగా ఏ ప్రాజెక్టుకైనా అనుసరించే విధానమే ఇది. కేసీఆర్ మాదిరిగా కాదు. ఆయన అక్రమంగా ప్రాజెక్టులు రీడిజైన్ చేసి.. తానే చీఫ్ ఇంజనీర్‌గా మారి అడ్డగోలుగా రూ.90 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. చివరికి అది వరదలకు దెబ్బతిని పనికిమాలిన పథకంలా మారింది. నాటి సీఎం కేసీఆర్ కాంట్రాక్టు సంస్థలతో కుమ్మక్కై.. అంచనాలు భారీగా పెంచేసి వేల కోట్ల ముడుపులు తీసుకున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ సారథ్యంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్ అధికారులను, నాటి మంత్రులను, ఇంజనీర్లను విచారించి ఇటీవలే కేసీఆర్‌ను ప్రశ్నించింది. దీంతో ప్రజల్లో తమపై వ్యతిరేకత మరింత పెరుగుతుందని భయపడుతున్న కేసీఆర్ అండ్ కో ఇప్పుడు బనకచర్లపై ఆరోపణలు మొదలుపెట్టారు. వారి వలలో చిక్కుకున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా వారి బాటలోనే నడుస్తోంది.



### ఒక్క కొత్త ప్రాజెక్టుకైనా అనుమతి ఉందా?


2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంతో పాలన సాగించారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా వాడుకునేందుకంటూ అనుమతుల్లేని అక్రమ ప్రాజెక్టులను చేపట్టారు. గోదావరి, కృష్ణా బోర్డు అనుమతులు లేకుండా.. విభజన చట్టానికి విరుద్ధంగా.. అపెక్స్ కౌన్సిల్ ఆమోదం పొందకుండానే కాళేశ్వరం, సీతారామ సాగర్, పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క బ్యారేజీ తదితర ప్రాజెక్టులకు టెండర్లు పిలిచి పనులు చేపట్టలేదా? వాళ్లు పాటించని నిబంధనలు ఏపీకి మాత్రమే వర్తిస్తాయా? నిజంగా వాటిని చంద్రబాబు గనుక అడ్డుకోవాలనుకుంటే అవి పూర్తయ్యేవా?

### ఇదీ ప్రాజెక్టు..

బనకచర్ల ప్రాజెక్టు పూర్తిగా వరద జలాలపై ఆధారపడిన పథకం. గోదావరి వరద నీరు ఏటా 3 వేల టీఎంసీల వరకు కడలిపాలవుతోంది. అందులో 200 టీఎంసీలను రాయలసీమకు తరలిస్తే సాగు, తాగునీటికి ఇక ఇబ్బందులే ఉండవు. కృష్ణా బేసిన్‌లో భవిష్యత్తులో నీటి లభ్యత తగ్గే అవకాశముంది. పైగా తెలంగాణ శ్రీశైలం జలాశయంలో చుక్క నీరు మిగలనివ్వడం లేదు. రాయలసీమకు ఏపీ నీరు తీసుకోకుండా విద్యుదుత్పాదన పేరుతో తోడేస్తోంది. దీనిని కప్పిపుచ్చడానికి ఆంధ్రప్రదేశ్‌పై ఆరోపణలు చేస్తోంది. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాల ద్వారా భారీగా నీరు దోచుకెళ్తోందని అంటోంది. కృష్ణా బోర్డే అలాంటిదేమీ లేదని చెబుతున్నా.. తన జలచౌర్యం బయటకు రాకుండా నానా యాగీ చేస్తోంది. కృష్ణా జలాల్లో తనకు సగం రావాలని పేచీ పెడుతోంది. ఈ నేపథ్యంలో.. అనవసర తగాదాలను నివారించాలంటే పోలవరం నుంచి గోదావరిని కృష్ణా బేసిన్‌కు అనుసంధానం చేయడమే ఉత్తమమని చంద్రబాబు భావిస్తున్నారు. రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో మూడు దశల్లో ఈ అనుసంధాన ప్రాజెక్టుకు రూపుదిద్దుతున్నారు. ఇది స్వీయ ఆదాయార్జన ప్రాజెక్టుగా ఉంటుంది. జలవిద్యుత్ ప్రాజెక్టులు, ఇళ్లు, పరిశ్రమలకు నీటి సరఫరా మొదలైనవాటి ద్వారా ఏటా రూ.2,763 కోట్లను ఆర్జించే వీలుంది. రూ.81,900 కోట్ల అంచనా వ్యయంలో 50 శాతం అంటే రూ.40,950 కోట్లు విదేశీ రుణంగా తీసుకోదలిచారు. కేంద్రం 20 శాతం అంటే రూ.16,380 కోట్లు భరిస్తే.. రాష్ట్రం పది శాతం వాటా కింద రూ.8,190 కోట్లు ఖర్చుచేస్తుంది. మిగతా 20 శాతం వాటాను అంటే.. రూ.16,380 కోట్లను ప్రైవేటు సంస్థల ద్వారా సమీకరిస్తారు. దేశంలోనే తొలిసారిగా.. వరద జలాలను ఎత్తిపోసే ఈ ప్రాజెక్టును మూడు దశల్లో చేపట్టాలని యోచిస్తున్నారు. తొలి దశలో గోదావరి వరదనీటిని తాడిపూడి వరద కాలువ ద్వారా పోలవరం కుడి ప్రధాన కాలువను కలుపుతూ 175 కిలోమీటర్ల మేర ప్రకాశం బ్యారేజీ దాకా 5,000 క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. ఇందుకయ్యే ఖర్చు రూ.13,800 కోట్లు. ప్రకాశం బ్యారేజీ నుంచి నీటిని బొల్లాపల్లి రిజర్వాయరు(150 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు)కు తీసుకెళ్తారు. ఇందుకు రూ.35,750 కోట్లు ఖర్చవుతుంది. బొల్లాపల్లి జలాశయం నుంచి బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు నీటిని తరలిస్తారు. బొల్లాపల్లి వద్ద 200 మెగావాట్ల జలవిద్యుత్కేంద్రం నిర్మిస్తారు. ఎగువన చర్లపల్లి రిజర్వాయరులోకి నీటిని తరలిస్తారు. 19.5 కిలోమీటర్ల టన్నెల్ తవ్వి సిద్ధాపురం చెరువును నీటితో నింపుతారు. దానిపై రూ.582 కోట్లతో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్లాంటు నిర్మిస్తారు. అక్కడే 6.6 కిలోమీటర్ల మేర ఇంకో సొరంగం తవ్వుతారు. ఈ ప్రాంతంలో 200 మెగావాట్ల సామర్థ్యంతో జల విద్యుత్కేంద్రం నిర్మిస్తారు. అక్కడి నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకు తీసుకెళ్లి నీటిని ఎత్తిపోస్తారు. ఈ ప్రక్రియ మొత్తానికి రూ.32,350 కోట్లు వ్యయమవుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమలోని దుర్భిక్ష ప్రాంతాలకూ.. పల్నాడులోని కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందడమే గాక.. పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు కూడా ఇవ్వడం సాధ్యపడుతుంది. మొత్తంగా 80 లక్షల మంది ప్రజలకు తాగునీరు, 91.4 లక్షల హెక్టార్ల ఆయకట్టు స్థిరీకరణ, కొత్తగా 3 లక్షల హెక్టార్లకు సాగునీరు, పరిశ్రమలకు 20 టీఎంసీల నీరు ఇవ్వాలన్నది ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ పథకంపై కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. డీపీఆర్‌ను సమర్పించాలని సూచించింది. ఇందులో భాగంగా ఫీజిబిలిటీ ప్రాథమిక నివేదికను రాష్ట్రప్రభుత్వం కేంద్ర జలసంఘానికి సమర్పించింది.

### జలసంఘం అనుమతిస్తేనే...

సాధ్యాసాధ్యాల నివేదికకు జలసంఘం ఆమోదం తెలిపి.. పర్యావరణ శాఖ నిర్దిష్ట అనుమతులు ఇస్తేనే బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు డీపీఆర్ తయారీ చేపడతామని చంద్రబాబు ఎప్పుడో స్పష్టంచేశారు. అయినా ఆయనపై బీఆర్ఎస్ నేతలు విషం చిమ్ముతున్నారు. తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధి ప్రదాత, సైబర్‌సిటీ నిర్మాత అయిన ఆయన కలలో కూడా ఆ రాష్ట్రానికి ద్రోహం తలపెట్టరని వారికీ తెలుసు. కానీ ప్రతిపక్షంలోకి వెళ్లాక వారి పరిస్థితి దయనీయంగా తయారైంది. లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేదు. ఈ నేపథ్యంలోనే మళ్లీ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసి లబ్ధి పొందాలని చూస్తున్నారు. అందులో భాగంగానే బనకచర్ల ప్రాజెక్టును బూచిగా చూపుతున్నారు. ఈ అనుసంధానం ద్వారా ఆంధ్రప్రదేశ్ జల దోపిడీ చేస్తోందని కేసీఆర్ మేనల్లుడు, మాజీ మంత్రి హరీశరావు ఆరోపిస్తున్నారు. ప్రతిపాదనల దశే దాటని ప్రాజెక్టుతో జలదోపిడీ ఎలా సాధ్యమో ఆయనే చెప్పాలి. మళ్లీ బీఆర్ఎస్ పుంజుకుంటుందన్న భయంతో రేవంతరెడ్డి ప్రభుత్వం కూడా హడావుడి చేస్తోంది.


NRT
AP Non Resident Telugu Society
North America
South America
Asia
Australia
మౌనంగానే ఎదగమని.. చేతల్లో చూపించిన
మనసున్న మా డాక్టర్ గారు
ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు వ్యవహారాలు,
సేవలు, పెట్టుబడుల సలహాదారు మరియు
ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా ఎంపికైన
శ్రీ రవి వేమూరు గారికి
అభినందన మందార మాల
శ్రీధర్ గొట్టిపాటి
ఛైర్మన్
ఎన్టీఆర్ ఫౌండేషన్
యూఎస్ఏ



# జాబ్ గ్యారెంటీ!

ఉపాధి కల్పనపై లోకేశ్ దృష్టి
సాంకేతిక విద్యాశాఖకు నూతన విధానం
డిప్లొమా విద్యార్థులకు అనుబంధ కోర్సులు
పది సెక్టార్లలో 24 రకాల కోర్సులు అందుబాటులోకి
అదనంగా సర్టిఫికెట్ జారీకి ప్రణాళిక
అందుకోసం ప్రత్యేకంగా సిలబస్
ప్రాంతాలు, పరిశ్రమలకు తగినట్లుగా శిక్షణ
యువత ఉపాధికి పెద్దపీట
రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ
పారిశ్రామిక పార్కుల ఏర్పాటు



చదువంటే ఏమిటి..? ఏం చదివితే మంచి ఉద్యోగాలొస్తాయి.. రాష్ట్రంలో భారీ ఎత్తున ఉపాధి కల్పనకు మార్గాలేమిటి..? డొక్కశుద్ధి ఉన్న మంత్రి ఇలా ఆలోచిస్తాడు. ఇప్పుడు నవ్యాంధ్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ కూడా రాష్ట్ర యువతకు జాబ్ గ్యారెంటీ కోర్సుల్లో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించారు. జీవితంలో త్వరగా స్థిరపడాలన్న లక్ష్యంతో విద్యార్థులు డిప్లొమా కోర్సుల్లో చేరుతుంటారు. అలాంటి వారికి అదనపు నైపుణ్యాలను అందించే దిశగా సాంకేతిక విద్యాశాఖ ద్వారా లోకేశ్ కొత్త విధానం అమల్లోకి తీసుకొచ్చారు. సాధారణంగా ఇచ్చే డిప్లొమా సర్టిఫికెట్‌తో పాటు అదనంగా మరో సర్టిఫికెట్ జారీకోసం అనుబంధ కోర్సులు అందుబాటులోకి తెచ్చారు. నాలుగో సెమిస్టర్‌లో ఈ కోర్సును పూర్తిచేసిన వెంటనే విద్యార్థులకు సర్టిఫికెట్ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించారు. అంటే డిప్లొమా కోర్సు మరో ఏడాది మిగిలి ఉండగానే విద్యార్థులకు అదనపు నైపుణ్య శిక్షణ సర్టిఫికెట్ చేతికి అందుతుంది. దానివల్ల డిప్లొమా పూర్తికాగానే వారికి ఉద్యోగాలు రావడానికి ఆస్కారం ఉంటుందని ఆయన భావిస్తున్నారు. 2024-25లో ఈ యాడ్ ఆన్ కోర్సులను ప్రయోగాత్మకంగా అమలుచేశారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి పూర్తిస్థాయిలో అమలు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రాంతాల వారీగా ఉన్న పరిశ్రమలతో విద్యార్థులను అనుసంధానం చేస్తున్నారు. మొత్తం రాష్ట్రాన్ని ఆరు క్లస్టర్లుగా విభజించారు. పది రకాల సెక్టార్లలో విద్యార్థులకు అదనపు శిక్షణ మొదలుపెట్టారు. డిప్లొమా రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం తరగతులు పూర్తయిన తర్వాత యాడ్ ఆన్ కోర్సులను మరో గంట సేపు అదనంగా బోధిస్తారు. ఇందుకోసం సాంకేతిక విద్యాశాఖ ప్రత్యేకంగా సిలబస్‌ను కూడా తయారుచేసింది.

### ఇవీ క్లస్టర్లు, కోర్సులు..

- **క్లస్టర్-1-ఉత్తరాంధ్ర:** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల్లో ఫార్మా, ఉత్పాదక పరిశ్రమలు ప్రధానం. ఈ క్లస్టర్‌లో ఫార్మాలో ఉపకరణాల నిర్వహణ, ఫార్మా ప్రాసెస్ కంట్రోల్, ఫార్మా ఇండస్ట్రీ ప్రాసెస్ సేఫ్టీ, ఉత్పత్తి రంగంలో నిర్వహణ, అడ్వాన్స్‌డ్ ఎన్‌డీటీ కోర్సులు ఉంటాయి.
- **క్లస్టర్-2-గోదావరి:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వా ప్రధాన పరిశ్రమ. ఈ క్లస్టర్‌లో ఆక్వా అమ్మోనియా రిఫ్రిజిరేషన్, ఆక్వా ప్లాంట్ ఆటోమేషన్ అండ్ మానిటరింగ్ కోర్సులు ప్రవేశపెట్టారు.
- **క్లస్టర్-3- కృష్ణా, గుంటూరు:** ఈ రెండు ఉమ్మడి జిల్లాల్లో మెకానికల్, టెక్స్‌టైల్ ప్రధాన పరిశ్రమలు. ఈ క్లస్టర్‌లో టెక్స్‌టైల్ పరిశ్రమలో మెషీన్ల నిర్వహణ- రిపేర్లు, స్పిన్నింగ్ మిల్లులో ప్రాసెస్ కంట్రోల్ కోర్సులు ఉంటాయి.
- **క్లస్టర్-4- ప్రకాశం, నెల్లూరు:** ఈ రెండు జిల్లాల్లో గ్రానైట్, ఆయిల్ టెక్నాలజీ ప్రధాన రంగాలు. ఈ క్లస్టర్‌లో గ్రానైట్ ఇండస్ట్రీలో మెషీన్ల నిర్వహణ- రిపేర్లు, పీఎల్‌సీ, ఎస్‌సీఏడీఏ ద్వారా ఆటోమేషన్, గ్రానైట్ క్వాలిటీ కంట్రోల్, ఆయిల్ ఇండస్ట్రీలో మెషినరీ నిర్వహణ, ఎలక్ట్రికల్ ఆటోమేషన్ కోర్సులు పెట్టారు.
- **క్లస్టర్-5-కర్నూలు, అనంత:** ఈ రెండు జిల్లాల్లో రెన్యువబుల్, సోలార్, విండ్ పవర్, ఆటోమేటివ్ ఆటోమొబైల్ ప్రధాన రంగాలు. ఈ క్లస్టర్‌లో సోలార్ ఎనర్జీ బేసిక్స్ అండ్ సిస్టమ్ డిజైన్, రెన్యువబుల్ సివిల్ ఇంజనీరింగ్, అసెంబ్లీ ఇన్ ఆటోమేటివ్స్, ఆటోమేటివ్స్‌లో ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ఆటోమేటివ్ డైనమిక్స్ అండ్ కంట్రోల్స్ కోర్సులు ప్రవేశపెట్టారు.
- **క్లస్టర్-6-కడప, చిత్తూరు:** ఈ జిల్లాల్లో సిమెంట్, ఎలక్ట్రానిక్స్ ప్రధాన రంగాలు, సిమెంట్ పరిశ్రమలో ఉపకరణాల నిర్వహణ, ఎలక్ట్రికల్ ఆటోమేషన్, మెటీరియల్ టెస్టింగ్ కోర్సులు, ఎలక్ట్రానిక్స్‌లో పీసీబీ డిజైన్ ఈక్యాడ్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, సేఫ్టీ ప్రొటోకాల్స్, పీఎల్‌సీ, ఎస్‌డీఏడీఏ కోర్సులు ప్రవేశపెట్టారు.

### 3,468 మందికి యాడ్ ఆన్ సర్టిఫికెట్లు

2024-25లో ప్రయోగాత్మకంగా 70 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో 3,468 మంది విద్యార్థులకు యాడ్ ఆన్ కోర్సులు బోధించారు. వారికి ఇప్పుడు సర్టిఫికెట్లు జారీచేస్తున్నారు. 2025-26 నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 'యాడ్ ఆన్'ను తప్పనిసరి చేశారు. రెండో సంవత్సరం చదివే సుమారు 13వేల మంది విద్యార్థులు తప్పనిసరిగా ఈ కోర్సుల్లో సర్టిఫికెట్ పొందాలి. వారికి 30గంటల పాటు ఇన్‌స్టిట్యూట్, ల్యాబ్స్‌లో శిక్షణ ఇస్తారు. మరో 10 గంటల పాటు సంబంధిత పరిశ్రమలకు తీసుకెళ్లి అక్కడి యంత్రాలు, వాటి పనితీరుపై అవగాహన కల్పిస్తారు. డిప్లొమా సర్టిఫికెట్, యాడ్ ఆన్ కోర్సు సర్టిఫికెట్, కోర్సు అనంతరం చేసే పారిశ్రామిక శిక్షణతో విద్యార్థులకు కచ్చితంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని లోకేశ్, ఉన్నతాధికారులు ధీమాగా ఉన్నారు.

### డిప్లొమాపై ఉద్యోగాలే లక్ష్యం

ఒకప్పుడు త్వరగా ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో డిప్లొమాలో చేరితే.. ఇప్పుడు ఎక్కువ మంది ఇంజనీరింగ్ కోసం డిప్లొమా చదువుతున్నారు. మూడేళ్ల డిప్లొమా అనంతరం ఈసెట్ ద్వారా ఇంజనీరింగ్‌లో సీట్లు పొందుతున్నారు. డిప్లొమాపై మంచి ప్యాకేజీలతో ఉద్యోగాలు వస్తున్నవారు కూడా వాటిని వదులుకుని ఇంజనీరింగ్ బాట పడుతున్నారు. దీనివల్ల డిప్లొమాతో ఉద్యోగాలు చేసేవారి సంఖ్య తగ్గుతోంది. ఇప్పుడు సాంకేతిక శాఖ తెచ్చిన కొత్త విధానంతో డిప్లొమా సర్టిఫికెట్‌తోనే ఉద్యోగంలో స్థిరపడే అవకాశం లభిస్తుంది.

### 20 లక్షల ఉద్యోగాల హామీ అమలు దిశగా..

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తామని టీడీపీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వ రంగంలో ఇన్ని ఉద్యోగాలు కల్పించడం అసాధ్యం. అందుకే ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కల్పనకు సీఎం చంద్రబాబు ప్రథమ ప్రాధాన్యమిస్తున్నారు. పరిశ్రమల స్థాపనకు జిల్లాల్లో పెద్దపీట వేయాలని కలెక్టర్లను ఆదేశించారు. అయితే కొన్ని జిల్లాల్లో కలెక్టర్లు జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశాలను సక్రమంగా నిర్వహించడం లేదు. చిత్తూరు, అల్లూరి జిల్లాల్లో ఈ ఏడాదిలో ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదు. ఒక్క కృష్ణా జిల్లాలో మాత్రమే 5 మీటింగ్‌లు జరిగాయి. మిగతా జిల్లాల్లో అంతకు తక్కువే నిర్వహించారు. రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ, సీఆర్‌డీఏ, ఈడీబీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఉన్నత విద్య, హౌసింగ్, పెట్టుబడులు- మౌలిక సదుపాయాలు, ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, మున్సిపల్, మైనింగ్, నెడ్‌క్యాప్, రోడ్లు, భవనాలు, స్కిల్ డెవలప్‌మెంట్, టూరిజం తదితర శాఖల ద్వారా కొత్తగా ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉంది. వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటే ఉద్యోగాలు వస్తాయి. ఈ నేపథ్యంలోనే.. జిల్లాల్లో ఎన్ని పెట్టుబడులు వచ్చాయి.. వస్తాయి.. ఎన్ని ఉద్యోగాలు కల్పించారు.. కల్పిస్తారనేదానిపై ప్రత్యేక దృష్టి సారించాలని పనిచేయాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు.





### రైతుల భాగస్వామ్యంతో పరిశ్రమలు

'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త' నినాదంతో జిల్లాల్లో విరివిగా పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు సీఎం శ్రీకారం చుట్టారు. ఈ పార్కులకు అవసరమైన భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలి. రైతులే స్వచ్ఛందంగా ముందుకొచ్చి సూక్ష్మ, చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేందుకు కూడా ప్రోత్సహించాలి. రాజధాని అమరావతి కోసం భూసమీకరణ చేసిన విధంగా.. పీ-4 విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ చేయాలి. అంతిమంగా పరిశ్రమలకు భూములిచ్చిన రైతులకు లబ్ధి చేకూరాలి. ఉదాహరణకు నక్కపల్లి దగ్గర ఆర్సిలర్ మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ రాబోతోంది. ఆ ప్రాంతం ఒక టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందుతుంది. త్వరలో రామాయపట్నంలో బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ వచ్చే అవకాశం ఉంది. వీటి కోసం భూములను త్యాగం చేసే రైతులకు అక్కడే ప్రయోజనం చేకూర్చాలి. ఇందుకోసం పీ-4 కాన్సెప్ట్‌ను తీసుకుని కసరత్తు చేయాలి. రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు 30 లక్షల ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. వీటిలో కొన్ని బాగా లేవు. అందుకే ఎంఎస్ఎంఈలను సర్వే చేసి ఎన్యుమరేట్ చేయమన్నారు. ఇది పూర్తయిన తర్వాత ప్రమాణాల ప్రకారం పరిశ్రమలను వర్గీకరణ (క్లాసిఫికేషన్) చేస్తారు. ఒక తరహా



పరిశ్రమలన్నింటినీ గ్రూపింగ్ చేసి వాటి ఉత్పత్తులను ప్రోత్సహిస్తారు. ఒక పరిశ్రమలో తయారైన ఉత్పత్తులు మరో కంపెనీకి ముడిసరుకు అవుతుంది. ఈ విధంగా ఎక్కడికక్కడ ఇంటిగ్రేషన్ (సమగ్రత) చేసి.. టెక్నాలజీని అందించి, మార్కెటింగ్ పరంగానూ ప్రభుత్వపరంగా అవసరమైన సాయం అందించాలని చంద్రబాబు నిర్ణయించారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా, హస్తకళల రంగాలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాలన్నది ఆయన సంకల్పం. అందుకే పరిశ్రమలకు అనుమతులు మంజూరులో సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయకూడదని స్పష్టంచేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా ప్రాజెక్టులను త్వరగా ప్రారంభించేలా అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పరిశ్రమలకు భూ కేటాయింపులు, కాలుష్యం, పర్యావరణ క్లియరెన్సులు వేగంగా వచ్చేలా చర్యలు తీసుకుంటే అవి త్వరగా గ్రౌండ్ అయ్యే అవకాశముంది. పెద్ద ప్రాజెక్టులకు ఆరు నెలలు, ఒక సంవత్సరంపాటు అనుమతుల మంజూరు ఆలస్యమైతే కొన్ని సందర్భాల్లో ఆ ప్రాజెక్టులు వెనక్కిపోయే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ, పాలనా యంత్రాంగం మొత్తం గేర్అప్ అవ్వాల్సిన అవసరం ఉంది.

### నాటి వేధింపులతో నేటికీ భయం..

సీఎంగా ఉండగా జగన్ కొట్టిన దెబ్బకు పెట్టుబడిదారులు పరారయ్యారు. పారిశ్రామికవేత్తలను రాజకీయ కారణాలతో కావాలని వెంటబడి వేధించారు. ఆస్తులు, వాటాలు రాయించుకోవడం.. పోర్టులు లాక్కోవడం వంటివి జరిగాయి. దీంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలనుకునేవారు భయపడి వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయారు. పోతూ పోతూ 'ఇక చచ్చినా ఆంధ్రప్రదేశ్‌కు రాం' అని చెప్పి మరీ పోయారు. నవ్యాంధ్రపై పెట్టుబడిదారులకు నమ్మకం పోయింది. ఆ నమ్మకాన్ని తిరిగి తెచ్చుకోవాలంటే ప్రభుత్వ యంత్రాంగమంతా సానుకూల దృక్పథంతో కష్టపడి పనిచేస్తేనే సాధ్యమవుతుంది. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో కొందరు ఇన్వెస్టర్లు రాష్ట్రానికి రావడానికి ముందుకొచ్చారు. అయితే అధికారుల లెక్కలేనితనంతో ఈవైపే రావడం మానేశారు. తర్వాత చంద్రబాబు రంగంలోకి దిగి.. పెట్టుబడిదారుల్లో విశ్వాస పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించారు. రూ.9.5 లక్షల కోట్లు పెట్టుబడులకు లైన్ క్లియర్ చేశారు. ఈ పరిశ్రమలు గనుక త్వరగా ఏర్పాటైతే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం నెరవేరుతుందని ఆయన భావిస్తున్నారు.

---


# కన్నప్ప.. గట్టెక్కిస్తాడా?





మంచు కుటుంబానికి ఎంతో ప్రతిష్ఠాత్మకమైన సినిమా.. కన్నప్ప. ఈ సినిమా కోసం భారీగా డబ్బు మాత్రమే కాదు.. ఎన్నో ఏళ్ల కష్టాన్ని పెట్టాడు మంచు విష్ణు. దీని బడ్జెట్ ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేదు కానీ.. తన మాటల్ని బట్టి చూస్తే రూ.200 కోట్లకు తక్కువ ఖర్చు కాలేదని స్పష్టమవుతోంది. మరి ఆ మేరకు బిజినెస్ అవుతోందా.. సినిమాకు సంబంధించి అన్ని హక్కులనూ అమ్మేశారా అంటే.. కాదనే సమాధానమే వినిపిస్తోంది. కానీ 'కన్నప్ప' మీద మంచు విష్ణు కాన్ఫిడెన్స్ మాత్రం మామూలుగా లేదు. తాను పెట్టిన పెట్టుబడి అంతా థియేట్రికల్ రెవెన్యూ నుంచే వచ్చేస్తుందని అతను ధీమా వ్యక్తం చేస్తున్నాడు. డిజిటల్ డీల్ కోసం ఓ ఓటీటీ సంస్థతో సంప్రదింపులు జరిగాయని.. కానీ వాళ్లు చెప్పిన నంబర్ నచ్చక డీల్‌కు నో చెప్పానని.. సినిమా హిట్టయితే ఎంత ఇస్తారు అని అడిగి.. ఆ అమౌంట్ రెడీ చేసుకోమని చెప్పి వచ్చేశానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో విష్ణు చెప్పడం విశేషం. ఇది కాన్ఫిడెన్సా.. ఓవర్ కాన్ఫిడెన్సా అన్నది సినిమా రిలీజైతే కానీ తెలియదు.

'కన్నప్ప' మీద ఏ నమ్మకంతో రూ.200 కోట్లకు పైగా బడ్జెట్ పెట్టారో కానీ.. సాధారణ ప్రేక్షకుల్లో మాత్రం సినిమాపై పెద్దగా అంచనాలు లేవు. మంచు ఫ్యామిలీ పట్ల ఉన్న వ్యతిరేకత వల్ల ముందు నుంచే ఈ సినిమాపై ఒక నెగెటివిటీ ముసురుకుంది. కేవలం విష్ణునే నటిస్తే ఈ సినిమాను అస్సలు పట్టించుకునేవారు కాదేమో. కానీ ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్.. ఇలా పెద్ద పెద్ద తారాగణాన్ని పెట్టుకుని సినిమాకు కొంచెం బజ్ తీసుకురాగలిగారు. ముఖ్యంగా ప్రభాస్ కోసం దేశవ్యాప్తంగా ఆయన అభిమానులు సినిమా చూస్తే చాలు తాము సేఫ్ అయిపోతామని విష్ణు అండ్ కో భావిస్తోంది. కానీ 'కన్నప్ప' టీజర్, ట్రైలర్ మాత్రం అంత గొప్పగా అనిపించలేదు. రిలీజ్ దగ్గర పడుతున్నా హైప్ పెరగట్లేదు. సినిమాకు అదిరిపోయే టాక్ వస్తే తప్ప కష్టమే. ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కన్నప్ప' మంచు వారిని ఏమేర గట్టెక్కిస్తుందో చూడాలి.

# వీరమల్లు బయటపడే మార్గమేది?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్లో 'హరిహర వీరమల్లు' అనే సినిమా అనౌన్స్ అయినపుడు.. ఈ చిత్రం నుంచి ఫస్ట్ టీజర్ రిలీజైనపుడు దానికి వచ్చిన హైప్ అంతా ఇంతా కాదు. పవన్ కళ్యాణ్ పవర్‌ను సరిగ్గా వాడుకుంటున్న సినిమాగా దీన్ని అభిమానులు కొనియాడారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని అనుకున్నారు. కానీ తర్వాత కరోనా సహ ఊహించిన పరిణామాలతో సినిమా బాగా ఆలస్యం అయిపోయింది. దీన్నుంచి దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తప్పుకున్నాడు. నిర్మాత ఏఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు అందుకున్నాడు. తర్వాత కూడా షూట్ సవ్యంగా సాగలేదు. అతి కష్టం మీద గత నెలలో చిత్రీకరణ పూర్తి చేసినా.. రిలీజ్ మాత్రం కుదరడం లేదు. జూన్ 12న పక్కా అనుకుంటే.. ఆ డేట్ కూడా దాటిపోయింది. కొత్త డేట్‌ను ప్రకటించడం లేదు. రోజులు గడిచిపోతున్నాయి. సినిమాకు ఉన్న క్రేజ్ కూడా పోతోంది. క్రమంగా పవన్ ఫ్యాన్స్ సినిమా మీద ఆశలు వదులుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. కేవలం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ఆలస్యం కావడం మాత్రమే సినిమా వాయిదాకు, కొత్త డేట్ ప్రకటించకపోవడానికి కారణం కాదు. ఆ పని దాదాపుగా పూర్తి కావస్తున్నా డేట్ ఇవ్వడం లేదంటే.. సినిమాకు బిజినెస్ కాకపోవడమే మెయిన్ రీజన్ అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. సినిమా బాగా ఆలస్యం కావడం వల్ల బడ్జెట్ తడిసిమోపెడైంది. అయిన ఖర్చంతా రిలీజ్‌కు ముందే రాబట్టాలని చూస్తున్నారు నిర్మాతలు రత్నం, దయాకర్ రెడ్డి. నాన్ థియేట్రికల్ డీల్ పూర్తయినప్పటికీ.. సినిమా వాయిదా వేయడం వల్ల రేటు తగ్గుతోందట. మరోవైపు థియేట్రికల్ హక్కులను అమ్మాలని చూస్తున్న రేటుకు తీసుకోవడానికి బయ్యర్లు ఎవ్వరూ సాహసం చేయలేదు. 'కల్కి' సినిమా స్థాయి ధరలకు సినిమాను కొని తాము ఏమైపోవాలని వాళ్లు బయపడుతున్నారు. సినిమా అనుకున్న సమయానికి పూర్తయి, హైప్ ఉన్న సమయంలో రిలీజై ఉంటే కథ వేరుగా ఉండేది. కానీ విపరీతమైన ఆలస్యం జరగడం, దర్శకుడు మారడం, పలుమార్లు రిలీజ్ వాయిదా పడడంతో హైప్ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో నిర్మాతలు చెబుతున్న రేట్లు అస్సలు వర్కవుట్ కావన్నది బయ్యర్ల మాట. లాభాలు రాకపోయినా.. కనీసం పెట్టుబడిని రాబట్టుకోవాలన్న నిర్మాతల ఆలోచన కరెక్టే. కానీ పరిస్థితులు బాగా లేని నేపథ్యంలో బయ్యర్ల కోణాన్ని కూడా వాళ్లు విస్మరించకూడదు. ఇలా ఆలస్యం చేస్తూ పోతే రేప్పొద్దున సినిమాకు ఓపెనింగ్స్ రావడం కూడా కష్టమవుతుంది. ఉన్నంతలో తక్కువ నష్టంతో బయటపడడమే ఉత్తమం అనుకుని.. రీజనబుల్ రేట్లకు సినిమాను అమ్మేయడం మంచిదనే అభిప్రాయం ఇండస్ట్రీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ దిశగా అడుగు పడితే తప్ప 'హరిహర వీరమల్లు'కు మోక్షం లభించేలా లేదు.


N₹T
AP Non Resident Telugu Society
మితభాషి.. మృదుస్వభావి.. వినయశీలి
ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు వ్యవహారాలు,
సేవలు, పెట్టుబడుల సలహాదారు మరియు
ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా ఎంపికైన
శ్రీ రవి వేమూరు గారికి
హార్దిక శుభాభినందనలు
అక్కిలి నాగేంద్రబాబు
ప్రెసిడెంట్, ఎన్నారై టీడీపీ, కువైట్



N₹T
AP Non Resident Telugu Society



మితభాషి.. మృదుస్వభావి.. వినయశీలి
ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు వ్యవహారాలు,
సేవలు, పెట్టుబడుల సలహాదారు మరియు
ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడిగా ఎంపికైన
శ్రీ రవి వేమూరు గారికి హార్దిక శుభాభినందనలు



బంధువులు, మిత్రులు మరియు
కార్యాలయ సిబ్బంది

కిరణ్ వేమూరు

నమస్తే ఆంధ్ర.కామ్
VOICE OF TELUGU PEOPLE
NAMASTEANDHRA.COM
FOR THE STATE # OF THE STATE # BY THE STATE
JUN 2025




Printed & Published by **Sagar Doddapaneni** on Behalf of **Sampark Media**, USA
For Advts Send an Email To: ads@namasteandhra.Com, # 510-409-1309, Read E-Paper @www.namasteandhra.com